quicktodaynews.com
RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 206 | శుక్రవారం, ఏప్రిల్ 19 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# బిఆర్ఎస్‌తో టచ్‌లో 20మంది ఎమ్మెల్యేలు

**- బిఆర్ఎస్ ఖచ్చితంగా 11 సీట్లు గెలవబోతోంది**

**- 22నుంచి బస్సు యాత్రలు చేపడతాం - బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో కెసిఆర్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,(క్విక్ టుడే):** తనతో ఇరవై మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన అసవరం తమకు లేదన్నారు. కానీ మోదీ ఈ ప్రభుత్వాన్ని పడగొట్టుకుండా ఉంటారా అని ప్రశ్నించారు. 20 మంది ఎమ్మెల్యేలను తీసుకొని రావాలా సార్ అని ఓ సీనియర్ కీలక నేత తనను సంప్రదించాడు. ఇప్పుడే వద్దని వారించానని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ప్రతినిధులతో కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ మనుగడపై కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయం గందరగోళం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏ



రాజకీయ గందరగోళం జరిగినా బీఆర్ఎస్‌కే మేలు జరుగుతుంది. ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను మళ్లీ చూస్తారు. బస్సు యాత్ర రూట్ మ్యాప్ ఇవాళ ఖరారవుతుంది. కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత ప్రారంభమైంది.. రానున్న రోజులు మనవే. పార్లమెంట్‌లో మన గళం వినిపించాల్సిన అవసరం ఉంది. కొందరు నేతలు పార్టీని వీడి వెళ్లినంత మాత్రానా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్‌లో టీమ్ వర్క్ లేదు.. స్థిరత్వం లేదు.

మిగతా 6లో...

# దేశంలో టెస్లా కార్ల ప్లాంట్

**- 2-3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు..!**

**- మోదీతో ఎలాన్ మస్క్ భేటి**



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే):** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే భేటి కానున్నారు. భారత పర్యటనలో భాగంగా ఎలాన్ మస్క్ మోదీతో సమావేశమై పలు విషయాలపై చర్చించనున్నారు. దేశంలో టెస్లా కార్ల ప్లాంట్ ఏర్పాటుతో పాటుగా మరిన్ని రంగాల్లో మస్క్ పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్క్ భారత్ పర్యటనలో భాగంగా టెస్లా కార్ల ప్లాంట్ కోసం దాదాపు 2 నుంచి 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిపై ఓ కీలక ప్రకటన చేయనున్నారు. ఇప్పటికే ప్లాంట్ లను ఏర్పాటు చేసేందుకు టెస్లా బృందాలు భారత్ లోని పలు రాష్ట్రాల్లో పర్యటనలు చేస్తున్నాయి. తాజాగా ఈ బృందాలు మూడు రాష్ట్రాల్లో ప్లాంట్ ల ఏర్పాటుకు అనువుగా ఉన్నట్లు సంస్థకు నివేదించినట్లు తెలుస్తోంది. ప్లాంట్ల ఏర్పాటు కోసం

మిగతా 6లో...

## సిఎం జగన్‌పై రాయి దాడి కేసు - వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విజయవాడ,ఏప్రిల్18:** సీఎం జగన్‌పై రాయిదాడి కేసులో అనుమానితుడిని విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం యువకుడిని కోర్టులో హాజరుపర్చారు. సీఎంపై రాయి విసిరింది అతనేనని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు పోలీసులు సింగ్‌నగర్ వ్డడెర కాలనీకి చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే.

# వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

**ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్**



**భద్రాచలం(క్విక్ టుడే):** శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవ వేడుకతో గురువారం భద్రాద్రి దివ్యక్షేత్రం పులకించిపోయింది. వేద మంత్రోచ్ఛరణల మధ్య సింహాసనాన్ని అధిష్టించిన రామయ్య భక్తకోటికి నేనున్నానంటూ కొండంత అభయమిచ్చాడు. కల్యాణమూర్తులు శోభాయాత్రగా మిథిలా ప్రాంగణానికి చేరుకోగానే, ఆ ప్రాంతమంతా శ్రీరామ నామస్మరణతో మార్మోగిపోయింది. గోదావరి నుంచి తీసుకొచ్చిన పుణ్య జలాలను భక్తులపై చల్లి ఆశీస్సులు అందించారు. సీతమ్మతో కలిసి స్వామివారు రాజాధిరాజుగా దర్శనమిచ్చారు. ఖడ్గం చేతబట్టి కిరీటాన్ని ధరించిన రాములవారిని చూసి భక్తజనం మురిసిపోయింది. శ్రీరామ మహా పట్టాభిషేక మహోత్సవానికి రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో గవర్నర్

మిగతా 6లో...

# 12 ఎంపి స్థానాలు గెల్చుకుంటున్నాం

**- బిజెపికి రాష్ట్రంలో తిరుగులేదు - మల్కాజిగిరిలో ఈటల భారీ మెజార్టీతో గెలుపు**

**- సికింద్రాబాద్‌లో నా గెలుపును ఎవరూ ఆపలేరు - ఈటెల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కిషన్ రెడ్డి**





**హైదరాబాద్,(క్విక్ టుడే):** ఎవరూ ఊహించని రీతిలో అత్యధిక స్థానాల్లో భాజపా విజయం సాధించబోతోందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తాము ఎవరికీ బీ టీం కాదని చెప్పారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, మల్కాజిగిరి భాజపా ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో 12కు పైగా స్థానాల్లో భాజపా విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాజకీయంగా ఈటల అనేక ఉద్యమాలు చేశారని.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఆయన్ను గెలిపిద్దామన్నారు. ఐకమత్యంతో పనిచేయాలని కార్యకర్తలు, నేతలకు పిలుపునిచ్చారు. నామినేషన్ వేసిన తర్వాత డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయాలని అధిష్ఠానం సూచించిందని.. కేడర్ అంతా ప్రచారంలో పాల్గొనాలన్నారు. ఇప్పటి వరకు దేశానికి ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని చెప్పారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నిక కూడా కీలకమని.. అక్కడ పార్టీ అభ్యర్థి వంశ

మిగతా 6లో...

# భువనగిరిలో గెలిస్తేనే కిక్కు

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**



**నల్గొండ,ఏ(క్విక్ టుడే):** ఎక్కడో గెలిస్తే కిక్కు ఏముందని.. భువన గిరిలో గెలిస్తేనే కిక్కు అని భువనగిరి పార్ల మెంట్ ఎన్నికల ఇంచా ర్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నా రు. గురువా రం మునుగొడులో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలేరు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఇబ్రహీంపట్నం, నియోజకవర్గ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

మిగతా 6లో...

# నగరంలో ఒక్కసారిగా మారిన వాతావరణం

**పలుచోట్ల ఉరుములతో కూడిన వాన**



**హైదరాబాద్,(క్విక్ టుడే):** నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. భారీ ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు ఆహ్లాదపరిచాయి. అక్కడక్కడా జల్లులు కురిశాయి. గురువారం సాయంత్రం హైదరాబాద్ నగర శివార్లలోని పలు ప్రాంతాల్లో

మిగతా 6లో...

# కార్పొరేట్ల కొమ్ముకాస్తున్న మోడీ

**- ఆదానీ అత్యంత పేదవాడు అంటూ సెటైర్లు - కేరళ పాలక్కాడ్‌లో రాహుల్ ప్రచారం**

**తిరువనంతపురం,(క్విక్ టుడే):** ప్రధాని మోడీ కార్పోరేట్ల కొమ్ము కాస్తున్నారని మరోమారు రాహుల్ మండిపడ్డారు. దేశంలో అత్యంత పేదవాడు ఆదానీ అం టూ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ దిగ్గజ నేతలు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ



తరుణ ంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కేరళలోని పాలక్కాడ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ గురువారం కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. 'రెండు భారతదేశాలు'

మిగతా 6లో...

# అశ్రునయనాల మధ్య సందినేని జనార్ధన్ రావుకు వీడ్కోలు

## బీఆర్ఎస్ నేత భౌతికకాయం వద్ద ప్రముఖుల నివాళి





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 18. (క్విక్ టుడే) :** మిర్యాలగూడ బైపాస్ రోడ్డు లో బుధవారం సినీ నటుడు రఘుబాబు కారు వెనుక నుండి బలంగా తగలడంతో అక్కడికక్కడే మరణించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సంధినేని జనార్ధన్ రావు అంత్యక్రియలు గురువారం ఐటి టవర్ వద్ద గల శాంతి ధామంలో నిర్వహించారు. వందలాదిగా తరలి వచ్చిన పార్టీ నాయకులు స్నేహితులు కుటుంబ సభ్యులు బంధువులు అభిమానుల, అశ్రునయనాల మధ్యన జనార్ధన్ రావు కుమారుడు సంధినేని భరత్ కుమార్ చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేశారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి స్వయంగా పాడేమోసి వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు. అంతకుముందు. శాసనమండలి చైర్మన్.. గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం. జనార్ధన్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి. సంధినేని జనార్ధన్ రావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు..కుటుంబ సభ్యులకు ధైర్య వచనాలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. జనార్ధన్ రావు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని.. గొప్ప నాయకుడిని కోల్పోయమని..పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని, పార్టీ ఏ పని అప్పగించిన.. సమర్థవంతంగా నిర్వహించే వారని పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని..తెలపారు. అంతకు ముందు ఉదయం.. కంచర్ల కృష్ణారెడ్డి , కంచర్ల భూపాల్ రెడ్డి ..తమ కుటుంబ సభ్యులతో కలిసి జనార్ధన్ రావు నివాసంలో వారిభౌతిక దేహాన్ని సందర్శించారు..ఉబికి వస్తున్న కన్నీరును ఆపుకోలేక కొద్ది గంటల క్రితం ముందు వరకు తనతో ఉండి తనతో మాట్లాడిన జనార్ధన్ రావు..తీవ్ర గాయాలతో విగతజీవుడు గా కనిపించడంతో తీవ్ర దిగ్భ్రమకు లోనై చలించి పోయారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు..గోన విష్ణువర్ధన్ రావు, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, మాజీ ఆర్.ఓ మాలె శరణ్య రెడ్డి కనగల్ ఎంపీపీ కరీం పాషా జడ్పీటిసి చిట్ల వెంకటేశం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి..బకరం వెంకన్న కంచనపల్లి రవీందర్రావు, సింగిల్ విండో చైర్మన్ లు వంగాల సహదేవ రెడ్డి,ఆలకుంట నాగరత్నం రాజు దోటి శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, నల్గొండ తిప్పర్తి కనగల్ మండల పార్టీ అధ్యక్షులు.. దేప వెంకట్ రెడ్డి, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగొని యాదయ్య, కౌన్సిలర్లు, మారగోని గణేష్, యామా దయాకర్, గోన రవీందర్రావు, మెరుగు గోపి రావుల శ్రీనివాస్ రెడ్డి జమాల్ ఖాద్రి,జాఫర్, బడుపుల శంకర్, కందుల లక్ష్మయ్య, నాగులవంచ వెంకటేశ్వరరావు, కట్ట వెంకటరెడ్డి తలారి యాదగిరి కౌకూరి వీరాచారి గంజి రాజేందర్ మహిళా నాయకులు మామిడి పద్మ, యాట జయప్రద రెడ్డి, కున్ రెడ్డి సరోజ, కోండ్ర స్వరూప కొప్పోలు విమలమ్మ గాలి రాధిక, పెరిక ఝాన్సీతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పార్లమెంటు ఎన్నికల తర్వాత

# రేవంత్ బిజేపీ లోకి వెళ్ళడం ఖాయం

**కోమటిరెడ్డి బ్రదర్స్ పెద్ద చీటర్స్..**
**వారికి రాజకీయ విలువలు లేవు.**
**రేవంత్ రెడ్డి లిల్లి పుట్ అనడంలో ఎటువంటి సందేహం లేదు**
**నా కుటుంబ చరిత్ర ఎందో వారి**
**కుటుంబ చరిత్ర ఏందో చర్చకు సిద్ధమా?**
**కోమటిరెడ్డి బ్రదర్స్ ను చూసి గోబెల్స్ సిగ్గు పడతాడు**
**మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు**
**గుంటకండ జగదీశ్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18. (క్విక్ టుడే) :** పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్ బిజేపీ లోకి వెళ్ళడం ఖాయం అని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ జగదీశ్ రెడ్డి అన్నారు . నల్లగొండ పట్టణంలో మీడియాతో మాట్లాడారు. కోమటిరెడ్డి బ్రదర్స్ పెద్ద చీటర్స్ అనే వారికి రాజకీయ విలువలు లేవు అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఏదో ఒక రోజు జైలుకు వెళ్లడం ఖాయం అన్నారు. నల్లగొండ జిల్లాను తాకట్టుపెట్టి కోట్లు సంపాదించింది కోమటిరెడ్డి బ్రదర్స్ కాదా అని ప్రశ్నించారు. ప్రజల కోసం ఎన్ని సార్లు అయినా జైలుకు వెళ్లే దమ్ము నాకు ఉందన్న జగదీష్ రెడ్డి, నేను నికార్సు అయిన ఉద్యమకారుడిని ఫైటర్ ను అని అన్నారు. నన్ను విమర్శించే అర్హత కోమటిరెడ్డి సోదరులకు లేదన్నారు. వైస్ ఇచ్చిన భిక్ష తో బ్రతికిన వాళ్ళు, కేసీఆర్ పై అవాకులు చవాకులు మాట్లాడటం సిగ్గు చేటు అన్నారు. ఇప్పటికైనా వారు తమ నైజం ను మార్చుకోక పోతే జాగ్రత్త బిడ్డ, లాగు విప్పి కొడతాం అని హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్ బూట్లు తుడుస్తూ , ఆయన సంక నాకుకుంటా కోమటిరెడ్డి అన్నదమ్ములు పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ లో ఉంటూ బీజేపీ కి ఓటెయ్యాలని చెప్పిన దగాకోర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఫైనాన్స్ సంస్థ లను మోసం చేస్తూ కోట్లాది రూపాయలను దోచుకున్న వీరు అగ్రర్భ శ్రీమంతుల్లాగా బిల్డప్ ఇస్తున్నారని ఆరోపించారు.

నా చరిత్ర ఎంటో, మీ చరిత్ర ఎంటో చర్చ పెడదామా అంటూ సవాల్ విసిరారు. తమ కుటుంభ చరిత్ర ఆస్తులపై మీడియా మిత్రులు విచారించాలని జగదీష్ రెడ్డి కొరారు. కోమటిరెడ్డి సోదరుల బలుపు అనగగోడతామన్న ఆయన వాళ్ల జిల్లాకు పట్టిన శని అంటూ విరుచుకుపడినారు. రేవంత్ రెడ్డి లిల్లి పుట్ అనడంలో ఎటువంటి సందేహం లేదన్న జగదీష్ రెడ్డి కేసీఆర్ అనుభవం, కమిట్మెంట్ ముందు వీరంతా లిల్లి పుట్స్ అన్నారు.గత 120 రోజుల పాలనలో ప్రజలకు పనికొచ్చే పనులు ఏమైనా చేశారా..? అంటూ ప్రశ్నించారు. రేవంత్ ముమ్మాటికీ బీజేపీ మనిషే... బీజేపీ లోకి పోతాడు అని కాంగ్రెస్ మంత్రులే లీక్ లు ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఐదేళ్ల పాటు సిఎంలను కొనసాగించే అలవాటు లేదన్నారు. కేసీఆర్ జోలోకి వస్తే తన్ని తరిమిస్తాం అని జగదీష్ రెడ్డి హెచ్చరించారు.

# అసిఫ్ నగర్ కాలువ మరమ్మతు కోసం పోరాటాలు చేస్తున్న జహంగీర్ గెలిపించండి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18.(క్విక్ టుడే) :** మూసి ఆధునికరణ అసిఫ్ నగర్ కాలువ మరమ్మత్తులు కోసం నిధులు కేటాయించాలని నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండంపల్లి సత్తయ్య కోరారు. గురువారం కట్టంగూరు మండలం మునుకుంట్ల ఐకెపి కేంద్రాన్ని, పరడ లో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఆసిఫ్ నగర్ కాలువ ద్వారా పంట పొలాలకు నీరు మూసీ ద్వారా వస్తున్నాయని అన్నారు గత 10 సంవత్సరాలుగా చెరువుల తూములు, తలుపులు ధ్వంసమైనాయని, కాలువలలో చెట్లు పెరిగి వచ్చే కొద్దిపాటి నీరు కూడా దామెర ఆకు అడ్డం రావడంతో చెరువులకు నీరు రావడంలేదని అన్నారు వచ్చే ఆ కొద్దిపాటి నీరు కూడా నిలువ ఉండకుండా కిందికి వెళ్లిపోతున్నాయని వాటిని రిపేరు చేయించాలని అనేకమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. నీరు లేక పంట పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల పంట పొలాలకు నీరు కోసం, పండిన పంట గిట్టుబాటు ధర కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ యొక్క సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. 19వ తేదీ శుక్రవారం భువనగిరిలో నామినేషన్ సందర్భంగా జరిగే రోడ్ షో కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం కట్టంగూర్ జోన్ కన్వీనర్ కట్టబక్కయ్య, మండల కమిటీ సభ్యులు కొండూరు సత్తయ్య ,మునుకుంట్ల గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన సైదులు, మునుకుంట్ల, పరడ గ్రామ శాఖ సభ్యులు పన్నాల చిన్న వెంకులు, చెడిపల్లి అయ్యన్న, రాములు , యాదయ్య, తమ్మయ్య , తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369



PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE
INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775



PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

## ఏవీ ఇన్‌ఫ్రో ఫ్రైడ్‌లో శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





**మేడిపల్లి, క్విక్ టుడే :** మేడిపల్లి లోని ఏ వి ఇన్ఫోఫ్రైడ్ అపార్ట్మెంట్స్ శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిధులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపిసిసి జనరల్ సెక్రటరీ చాడకొండ వెంకటేష్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరుకావటం జరిగింది. ఈ కార్యక్రమం లో రవి మాట్లాడుతూ ఆ గణపతి ఆశీస్సులతో ఏ వి ఇన్ఫోఫ్రైడ్ లో నివసిస్తున్న వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్, మేడిపల్లి వీరాంజనేయ స్వామి టెంపుల్ ట్రస్ట్ డైరెక్టర్స్ జంగాచారీ, పవన్ గౌడ్, అయిలేష్ యాదవ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు 1వ డివిజన్ ఇంచార్జ్ మహ్మద్ మజర్, ఉప్పరి ఉదయ్ కుమార్, పంగ రాజు, మణిరం నాయక్, మహేష్, శారదా గౌడ్ మరియు ఏ వి ఇన్ఫోఫ్రైడ్ అసోసియేషన్ మెంబెర్స్ ప్రెసిడెంట్ గూడూరు సరిత, జనరల్ సెక్రటరీ చెట్టిపల్లి రాజి రెడ్డి, సతీష, ప్రకాష్ రెడ్డి, దిడ్డి శిరీష, సబితా రావు,లక్ష్మి రెడ్డి,నారాయణ రెడ్డి, ప్రియాంక రావు, అర్చన, యామిని, అమరేందర్ రెడ్డి, శ్రీధర్,శిరీష, విజయ్ కంజూరి, హారిక, సుష్మ ధనరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

### పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిశేశ్వర్ రావు






**పీర్జాదిగూడ క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ త్రిశేశ్వర్ రావు ఆధ్వర్యంలో 'సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రోగ్రాం' (SVEEP–2024 )పై ఆర్‌పీ స్వయం సహాయక సంఘాలు, మున్సిపల్ అధికారులకు, మెప్మా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రయుధం లాంటిదని, ఓటు కలిగివున్న వారే ప్రజాస్వామ్యంలో రాజులు, రాణులు అన్నారు. ఓటును తప్పకుండా కలిగి ఉండాలని, అందుకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోని ఎన్నికల్లో భాగస్వాములయ్యేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నగర పరిధిలోని పర్వతాపూర్ డబుల్ బెడ్రూమ్ సముదాయాల వద్ద ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అనిల్, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏవీ ఇన్‌ఫ్రో ఫ్రైడ్‌లో శ్రీ విజయ గణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ట



**పీర్జాదిగూడ క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏవీ ఇన్ఫో ఫ్రైడ్ నందు నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు.

## గురుకుల విద్యార్థి ప్రశాంత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### జిల్లా యువజన సంఘం సమైక్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 18. (క్విక్ టుడే ) :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై మృతి చెందిన ఆరో తరగతి చదువుకునే విద్యార్థి చిన్నలచ్చి ప్రశాంత్ కుటుంబాన్ని రాష్ట్రప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని జిల్లా యువజన సంఘ సమఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞాప్తి చేశారు. ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ సంఘటనకు బాధ్యులైన భువనగిరి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ వార్డెన్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతికి కారణమైన ప్రిన్సిపాల్ ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసి. మృతి చెందిన విద్యార్థి ప్రశాంత్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి అని అన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు

## ఈనెల 22లోగా ఫారం 12 సమర్పించాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరి చందన

**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 18. (క్విక్ టుడే) :**

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనే ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు ఈనెల 22లోగా ఫారం– 12 ను సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు. 22 తర్వాత సమర్పించే ఫారాలు పరిగణనలోకి తీసుకోబడవని ఆమె స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ పై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లోక సభ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఇదివరకే ఉద్యోగులు వారి పేర్లను, ఇతర వివరాలను సమర్పించిన వారందరూ తక్షణమే ఓటరు గుర్తింపు కార్డు,డ్యూటీ ఆర్డర్ ఇతర వివరాలతో ఫారం– 12డి సమర్పించాలని అన్నారు. హెూమ్ వోటింగ్ లో భాగంగా వృద్ధులు, వికలాంగులు ,అత్యవసర సేవలు అందించే వారికి ఫారం 12–డిని, అదేవిధంగా ఎన్నికల విధులలో ఉండే అధికారులు, సిబ్బంది, పోలీసులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, వివరాలను సమర్పించాలని, ఈనెల



22లోగా వీటిని సమర్పించాలని ఆమె పునరుద్ఘాటించారు. జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి ,పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి, జిల్లా ఎన్నికల శిక్షణ రిసోర్స్ పర్సన్ తరాల పరమేష్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు రీసోర్స్ పర్సన్ ఫారం 12 పంపిణీ, పూర్తి చేసిన ఫారాల సమర్పణ, జత చేయాల్సిన ధ్రువపత్రాలు , నిర్దేశించిన సమయం, తదితర వివరాలను క్షుణ్ణంగా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వివరించారు.

## తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 18. (క్విక్ టుడే) :**

అడవి దేవులపల్లి మండలం చిట్యాల టెయిల్ పాండ్ వద్ద ఉన్న ఇన్ టేక్ వెల్ నుండి నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు సరఫరా చేస్తున్న తాగునీటి విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అడవిదేవులపల్లి మండలం చిట్యాల వద్ద ఉన్న టెయిల్ పాండ్ ఇన్ టేక్ వెల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ తాగునీటికి పరిస్థితిని పరిశీలించారు. ఇన్ టేక్ వెల్ లో ప్రస్తుతం అందుబాటులో ఉన్న తాగునీరు, భవిష్యత్తులో అవసరమయ్యే తాగునీరు తదితర విషయాలను అధికారులతో చర్చించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటికి సమస్యలు ఉత్పన్నం కాకుండా తాగునీటి పంపులను ప్రస్తుతం ఉన్న నీటిమట్టానికంటే మరో 10 ఫీట్లు కిందికి దించాలని ఆయన అధికారులకు సూచించారు .ప్రస్తుతం ఉన్న నీటితో తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని, 90 ఎమ్ ఎల్ డి నీటిని మిర్యాలగూడ నియోజకవర్గంలోని గ్రామాలు మున్సిపాలిటీకి తాగునీరు వస్తుందని, అదేవిధంగా మరో 60 ఎంఎల్ డి నీరు సూర్యాపేటకు వస్తుందని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉన్న నీటిని సక్రమంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పారు. అనంతరం ఆయన ఉదయ సముద్రం రిజర్వాయర్ ను తనిఖీ చేసి అక్కడ తాగు నీటి పరిస్థితిని పరిశీలించారు.

అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేయగా పాయింట్ .54 టీఎంసీ నుండి 1.05 టీఎంసీలకు నీరు పెరిగిందని మూడు నెలలకు సరిపడే తాగునీరు ఉందని జూలై వరకు ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్, రాష్ట్ర మిషన్ భగీరథ ఈఎన్ సి కృపాకర్ రెడ్డి, సీఈ చెన్నారెడ్డి, మిషన్ భగీరథ జిల్లా ఎస్ ఈ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## మొదటి రోజు నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 18. (క్విక్ టుడే ) :** లోకసభ ఎన్నికలలో భాగంగా గురు వారం మొదటి రోజునా మినేషన్ల స్వీకరణ సందర్భం గా నల్గొండ పార్లమెంట్ స్థానానికి నలుగురు అభ్యర్థు లు 6 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు నల్గొండ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. చోల్లేటి ప్రభాకర్ స్వతంత్ర అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరపున వారి ప్రతిపాదకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. సోషలిస్ట్ పార్టీ (ఇండియా) తరపున రచ్చ సుభద్రా రెడ్డి ఒక సెట్ నామినేషన్ ను, ప్రజావాణి పార్టీ తరపున లింగిడి వెంకటేశ్వర్లు 2 సెట్ల నామినేషన్ ను దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.

## మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో పాల్గొన్న గుత్తా



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 18. (క్విక్ టుడే ) :**

చిట్యాల పట్టణ కేంద్రంలో మాజీ సర్పంచ్ శ్రీ లక్ష్మీ –సైదులు యాదవ్ ఇంట్లో జరిగిన మల్లిఖార్జున స్వామి , రేణుక ఎల్లమ్మ కల్యాణోత్సవం కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , బి ఆర్ యస్ పార్టీ నేతలు ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవన నిర్మాణం పూర్తయ్యేదేప్పుడో?



**చెన్నూర్, ఏప్రిల్ 18. క్విక్ టుడే న్యూస్:** చెన్నూర్ మండలంలోని అస్నాధ గ్రామంలో చేపట్టిన అంగన్వాడీ భవన నిర్మాణం అధికారులు నిర్లక్ష్యనికి నిలువుటద్దంగా మారింది. ఏడ్డెళ్ల క్రితం సుమారు రూ. 4 లక్షలతో చేపట్టిన భవన నిర్మాణ పనులు ఏళ్ళ తరబడి అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మళ్ళీ తిరిగి ఏడాది క్రితం పనులు చెప్పట్టిన ప్రయోజనం లేకపోయింది. భవనం పూర్తి కాకముందే పగుళ్ళు తెలుతు న్నాయి. వెంటనే అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేయాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## చెన్నూర్ నుంచి గోదావరిఖనికి బస్సు సౌకార్యం కల్పించాలి




**చెన్నూర్, ఏప్రిల్ 18. క్విక్ టుడే న్యూస్ :**

చెన్నూర్ నుండి గోదావరిఖనికి ఆర్టీసీ బస్సు సౌకార్యం లేక ఎన్నో ఇబందులు పడుతున్నారు. చెన్నూర్ నుంచి నిత్యం వందల మంది ప్రయాణికులు గోదావరిఖనికి రాకపోకలు సాగిస్తుంటారు. బస్సు సౌకార్యం లేనందున శ్రీరాంపూర్ వద్ద ఇందారం క్రాస్ రోడ్ వద్ద బస్సు దిగి మంచిర్యాల నుంచి వచ్చే బస్సులలో వెళ్లాల్సి వస్తుంది. అధికారులు స్పందించి వెంటనే చెన్నూర్ నుండి గోదావరిఖనికి ఆర్టీసీ బస్సు సౌకార్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# వివేకంతో ఓటేసే సమయమిది!



దేశంలో శుక్రవారం తొలిదశ సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగబోతున్నది. మరో ఐదేళ్ల పాటు మనమంతా ఎవరి పాలనలో ఉండాలో..ఎవరైతే ప్రజలకు, దేశానికి అవసరమో గుర్తించి ఓటేయడం అలవాటు చేసుకోవాలి. ఓటును అమ్ముకోవడమా లేక నమ్ముకోవడమా అన్నది భారతీయులు గుర్తించాలి. ఉన్నంతలో ఎవరు మంచో ..ఎవరు చెడో బేరీజు వేయాలి. ఆయా రాంగాలను తీసుకుని చర్చ చేయాలి. లేదా తెలిసిన వారితో చర్చించాలి. ఏడుదశల్లో జరిగే ఎన్నికల్లో అన్ని పార్టీల రంగు,రుచి ప్రజలకు తెలుసు. ప్రాంతీయ పార్టీలతో పాటు, జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల పాలన కూడా చూశాం. ఇందులో ఎవరు ప్రజలకు అనుగుణ ంగా నిర్ణయాలు తీసుకుంటారో అన్నది చూడాలి. ఎందుకంటే గత పదేళ్ల మోడీ పాలనను బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. అలాగే అంతకుముందు పదేళ్ల యూపిఎ పాలనను కూడా బేరీజు వేసుకో వాలి. మోడీ పదేళ్ల పాలనలో నిరుద్యోగం పెరిగిందే తప్ప తగ్గలేదు. నిరుద్యోగం రూపుమాపే చర్యలు తీసుకోలేదు. ధరలు విపరీతంగా పెరిగాయి. జివిఎస్టీతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయి ఉద్యమం చేసేంతగా సమస్యలు ఏర్పడ్డాయి. విపక్షాలను కూడా ప్రజలు నమ్మడం లేదు. అలాగే ఆయా రాష్ట్రాల్లో ప్రజారంజక పాలన అందిస్తున్నారా..అంటే అదీలేదు. తమ రాష్ట్రాల్లో నిరంకుశంగా వ్యవహరిస్తూ వస్తున్న ప్రాంతీయ పార్టీలు కేంద్రంపై యుద్ధానికి కదిలినా ప్రజలు నమ్మడం లేదు. ఎందుకంటే రాష్ట్రాల్లో ఇష్టం వచ్చినట్లుగా పాలన చేస్తూ...అప్పుల ఊబిలోకి నెడుతూ.. డబ్బుల పందేరాన్ని సంక్షేమం, అభివృద్ధిగా చూపస్తున్న పాలకులు తీరును గుర్తించాలి. దేశంలో వివిధ సమస్యలపై ఇప్పటికే లెఫ్ట్ పార్టీలతో పాటు, దాని అనుబంధ సంస్థలు,కార్మిక సంఘాలు వివిధరూపాల్లో పోరాటాలు చేస్తున్నాయి. ఆయా రాష్ట్రాల్లో సమస్యలను ఆధారం చేసుకుని ఉద్యమిస్తున్నాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితుల కారణంగా కొంత వెనకడుగు తప్పడం లేదు. బెంగాల్లో మమతపై పోరాటం చేస్తున్న లెఫ్ట్ పార్టీలకు కాంగ్రెస్‌తో కలసి పోరాడలేక పోతున్నాయి. కేరళలో కూడా అలాంటి పరిస్థితులే ఉన్నాయి. అయితే స్థూలంగా స్థానిక సమస్యలపై పోరాటాలు చేసేలా ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అను గుణంగా నడుచుకోవడం ద్వారా పాలకుల దుర్నీతిని ఎండగట్టాలి. ఇప్పుడు ఓటుకాలం కనుక మనం ఆలోచించి ఓటేయాల్సి ఉంది. అయితే ఆయా పార్టీల్లో ఉన్న అనైతకృతను క్యాష్ చేసుకోవాలని బిజెపి చూస్తోంది. విపక్ష పార్టీలు పాలిస్తున్నా రాష్ట్రాల్లో రేతల అవినీతిపై కూడా బిజెపి కాచుకుని కూచుంది. ఇవన్నీ కూడా బిజెపికి కలసివచ్చేలా ఉన్నాయి. అయితే సమస్యల ఆధారంగా పోరాడాలని వివిధ పార్టీలు ముందుకు వస్తే ప్రజల మద్దతు వస్తుంది. ప్రధానంగా రైతాంగ, కార్మిక సమస్యలపై లెఫ్ట్ అనుబంధ సంస్థలు ముందునుంచీ ఉద్యమిస్తున్నా ఫలితం కానరావడం లేదు. ప్రజలు ఈ సమస్యలపై ఎవరికి వారు అంచనా వేసుకోవాలి. ఎవరికి ఓటు వేస్తే మన జీవితాలు, దేశం పదిలంగా ఉంటుందో ఆలోచన చేయాలి. గతంలో రైతులు ఆందోళనకు దిగి కేంద్రానికి ముచ్చెమట లు పట్టించారు. గతంలో తమిళనాడు రైతులు కూడా ఢిల్లీ వేదికగా ఆందోళను దిగారు. అయితే రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. సాగుచట్టాలను వెనక్కి తీసుకున్నా రైతు సంక్షేమానికి ఒక్క గట్టి నిర్ణయం కూడా తీసుకోలేదు. దీనిని ఆసరగా చేసుకుని రైతులను కలుపుకుని ఉద్యమిం చేందుకు రాజకీయ పార్టీలు ముందుకు వచ్చిన ఆఫలితం దక్కలేదు. ఈ సమస్యలన్నీ పోటీ చేస్తున్న అభ్యర్థుల ముందుంచాలి. మోడీ పదేళ్ల పాలనలో దేశంలోని సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీ య పరిస్థితి దిగజారాయి. దేశంలో 50 శాతంపైబడి ప్రజానీకం వ్యవసాయంపై ఆధారపడుతున్నారు. అలాంటి వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడింది. 2022 నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని ప్రధాని మోడీ ప్రగ్భాలు పలుకుతున్నాడని, కానీ మరోపక్క గత ఏడాదిన్నరలో గ్రామీణ ప్రాంతాల వారి ఆదాయం తగ్గిందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయని విపక్షాలు గుర్తుచేశారు. దేశంలో 42 శాతం రైతుల ఆత్మహత్యలు పెరిగాయని అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. వ్యవసాయరంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలో రైతుల వద్ద భూములను బలవంతంగా లాక్కొంటున్నారు. నరేగా కేటాయింపులను 50శాతం తగ్గించారని, ఫలితంగా 20 రోజుల మాత్రమే పని ఉంటుందని అన్నారు. దేశంలోని 80 శాతం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులున్నారని, బిజెపి వారిపై దాడి చేస్తోందని విమర్శిస్తున్నారు. రైతులు, కార్మికులు సమస్యలతో సతమతమవుతున్నారని, మోడీ పాలన అన్ని రంగాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శలు పెరిగాయి. ప్రజాస్వామ్య హక్కులపై దాడి కొనసాగుతోందని, ప్రజలను కుల, మత ప్రాతిపదికన విభజిస్తున్నారు. దేశం మొత్తంగా తిరోగమనంలో వుందని, అన్ని రంగాలను ధ్వంసం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. నిరుద్యోగం పెరిగిందని, ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని ఆందోళన చెందుతు న్నారు. విద్యా, వైద్యం, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటీకరణ చూశారు. కార్పొరేట్ శక్తులను ప్రభుత్వ పాలనలోకి తీసుకొచ్చేందుకు మోడీ తహతహలాడుతున్నారు. మేక్ ఇన్ ఇండియా నినాదంలో పస లేదు. ఉన్న పరిశ్రమలే మూత పడుతున్నాయని మండిపడుతున్నారు. మొత్తంగా దేశంలో ప్రజలందరూ సమస్యలను ఎదుర్కొంటున్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. టోకు ధరల సూచి ఆందోళనకరంగా ఉంది. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి పరిస్థితికి అద్దం పడుతోంది. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యా వసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. మార్కెట్లమీద గుత్తాధి పత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను వినియో గదారుల మీదకు నెడుతున్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఊడిపో తున్నాయి. నిరుద్యోగం మరింత పెరుగుతోంది. ఈక్రమంలో ప్రజలు ఈ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి. ఎవరు గెలిస్తే మాకేం టన్న ధోరణి నుంచి బయటపడాలి. ఆలోచన చేయాలి.

# అట్టడుగు వర్గాలకు చేయూత ఏదీ

## శ్రామికులకు అండగా పోరాటాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18:** సామాజిక న్యాయం అంటే సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం. అంటరానితనం, కుల వివక్ష అంతం కావాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' రూపొందడం విధానాల మార్పు ద్వారానే సాధ్యం. గిరిజనులు కేంద్రీకరించివున్న 30 మండలాల్లో సగం ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి.

మహిళలపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుకబడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడంలేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికులకు కనీసవేతనం 18 వేలు చెల్లించడంతోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం. అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి.

కౌలురైతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించింది. యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని తెచ్చింది వాజ్‌పాయ్ ప్రభుత్వమే. మన్మోహన్ సింగ్‌తో పాటు రాజశేఖరరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వాలు దాన్ని యధాతథంగా అమలు చేశాయి. సిపిఎస్ రద్దు చేస్తామని 2014లో హామీనిచ్చిన చంద్రబాబు ఆ ఊసే ఎత్తలేదు. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడ మేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుంది. సంపన్నుల కొమ్ముకాసే చర్యలవల్ల కొద్దిమంది కోటీశ్వరుల వుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.

# వేడెక్కుతున్న ఎపి రాజకీయం

## - అధికార,విపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలు - విపక్షాలను చిత్తు చేసే యోచనలో వైకాపా



**అమరావతి,ఏప్రిల్18:** ఎపిలో రాజకీయ వేడి సెగపుట్టిస్తోంది. ఓ వైపు చంద్రబాబు అప్పుడే ఎన్నికల రంగంలోకి దూసుకుపోతున్నారు. వైకాపా కూడా ఎన్నిలే లక్ష్యంగా రాజకీయ కార్యాచరణతో సాగుతోంది. ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నట్లు ఎపిలో క్విడ్‌ప్రో జరుగుతుందని ప్రచారం సాగుతోంది. ప్రజలకు అప్పనంగా డబ్బులను పంచుతూ..వారిని ఓటు బ్యాంకుగాచూస్తున్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఒకవైపు, లెఫ్ట్ పార్టీలు మరోవైపు ఇప్పటికే రంగంలోకి దిగాయి. ఈ దశలో లెఫ్ట్ పార్టీలు కూడా అధికార పార్టీ లక్ష్యంగావిమర్శలు ఎక్కుపెడుతున్నాయి. అందరి లక్ష్యం ఇప్పుడు జగన్‌ను దింపడమే కావడంతో ఎవరు ఏ మేరకు రాణిస్తారన్నది ఎన్నికల తరవాత తేలనుంది. మోడీ, జగగన్ గత సార్వత్రిక ఎన్నికలో ఇచ్చిన హామీలు నమ్మి వారిని అందలమెక్కించిన ప్రజలకు నిరాశే మిగిల్చారని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం టిడిపి మాత్రం తాము అధికారంలోకి రావడమే పరిష్కారం అని ప్రకటిస్తోంది. తమకే పరిస్తితులు అనుకూలంగా ఉన్నాయని, వైకాపాని ప్రజలు నమ్మడం లేదన్న ప్రచారాన్ని ఉధృతం చేస్తోంది. ప్రస్తుతం ఎపిలో ఉన్న సమస్యలు ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని తపిస్తున్న టిడిపికి సానుకూల పరిణామంగా మారనుంది. ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. ఈలోగా ప్రభుత్వంపై ఎంతో కొంత వ్యతిరేకత పెరుగుతుంది తప్ప తగ్గదు. ఈ లెక్కన చూసుకున్నా వైసీపీకి వచ్చే ఎన్నికల్లో అనుకూల వాతావరణం ఉన్నట్లు అనుకోవడానికి లేదు. ప్రస్తుత పరిస్థితులను టిడిపి తనకు అనుకూలంగా ఏ మేరకు వ రా ్ ు చ క ు ం ట ు ం దో వే చి చ ూ డ ా డా ల్సిం దే. జగన్మోహహన్ రెడ్డి ప్రస్తుతం ఏపీలో చేపడుతున్న కార్యాక్రమాలు అంటే కూవలం నగదు పందేరం తప్ప మరోటి కానరావడం లేదు. మూడురాజధానుల పేరుతో ప్రజలను దగా చేస్తున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాలపైనే దృష్టి పెట్టినా అదే ఫలితాలు సహజంగా అసెంబ్లీలోనూ ప్రతిఫలిస్తాయి. కొన్ని మార్పులు ఉన్నా..జగన్‌కు ఎదురుగాలి అనే విషయం కనిపిస్తోంది. అభివృద్ధి పనులు జరగడం లేదని ప్రజలు కూడా ఆందోళన చెందుతున్నారు. పెట్టుబడులు రావడం లేదు. ఇవన్నీ జాగ్రత్తగా గమనిస్తున్న చంద్రబాబు ఆయన టీమ్ వైకాపాపై బురదజల్లి దానిని అడ్రస్ లేకుండా చేయాలని చూస్తున్నారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా పెద్ద హామీలు అమలు చేయడంలో వైకాపా విజయం సాధించలేకపోయింది. బిజెపితో సాహచర్యంలో కూడా పెద్దగా ఎపికి ఒరిగిందేమీ లేదు. మరో వైపు విశాఖ ఉక్కు దీక్షలు ఉధృతంగగా చేపట్టారు. వాస్తవానికి కడపకు ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాల్సింది కేంద్రం. విభజన చట్టంలో కడప స్టీల్ ప్లాంట్ అంశం ఉంది. వెనకబడిన కడప జిల్లా ప్రాజెక్టు కోసం ఎందుకు కేంద్రంపై ఒత్తిడి చేయలేదని ఇప్పుడు విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం నూతన రాజకీయ ప్రత్యామ్నాయ ఏర్పాటుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఉమ్మడి వేదికగా కసరత్తు చేస్తున్నాయి. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తామని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు జగన్ విఫలమయ్యారని ఆరోపిస్తున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు, ప్రజా సంక్షేమ కల్పనకు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ కార్యక్రమం ముందడుగుగా సాగనున్నారు. అమరావతి నిర్మాణం త్రీడీలో చూపి మోసం చేపించారని వైకాపా నేతలు మండిపడుతున్నారు. మొత్తంగా ఎవరికి వారు వ్యూహ ప్రతివ్యూహాలతో రాజకీయం వేడెక్కిస్తున్నారు.



# ఎపిలో వేడెక్కిన రాజకీయం

## - నోటిఫికేషన్ రాకతో మరింత సందడి - అమరావతిపైనే విపక్షం దృష్టి

**అమరావతి,ఏప్రిల్18:** ఎన్నికల సందడి మొదలయ్యింది. ఇప్పటికే ప్రధాన పార్టీల నేతలు ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. నామినేషన్లు వేసేందుకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ క్రమంలో ఎపిలో చంద్రబాబు, జగన్ పాలనను బేరీజు వేసుకుని ప్రజలు తమ ఓటు హక్కును ఎవరికి వేయాలని ఇప్పటి నుంచే చర్చించాలి. ఇందులో ఇరు పార్టీలకు పరోక్షంగా బిజెపి మద్దతు ఉండనే ఉంది. ఇప్పుడు బిజెపి టిడిపితో కూడా కలసి రాజకీయం చేస్తోంది. అందుకే రాజకీయ పార్టీల నేతలు చెప్పే మాటలు గుడ్డిగా నమ్మరాదు. ఎందుకంటే సాక్షాత్తు ప్రధానమంత్రి ప్రారంభించిన రాజధాని అమరావతి నిర్మాణం గందరగోళంలో పడింది. ఐదేళ్లుగా రాజధాని లేకున్నా.. దాన్ని నిర్మించకున్నా బిజెపి కిమ్మనలేదు. ఇక్కడి స్థానిక నేతలు విమర్శలు చేసినా కేంద్రంలోని పెద్దలు మాత్రం నోరు మెదపలేదు. కారణం జగన్‌తో లోపాయకారి అవగాహన ఉందన్న ప్రచారమే కారణం. అందుకే కేంద్రం నోరు విప్పలేదు. పోలవరంలో ముంపునకు గురైన లక్షలాది ఆదివాసులకు సరైన పరిహారం అందక కన్నీళ్లు పెట్టుకున్నా కూడా జాతీయ ప్రాజెక్టును పర్యవేక్షిస్తున్న బిజెపి సడిచేయలేదు. వరదలు వచ్చినప్పుడు నిర్వాసితుల నానా కష్టాలు పడ్డా కేంద్ర రాష్ట్రాలు చోద్యం చూశాయి. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీ కరణ చేస్తున్నా జగన్ నోరు మెదపలేదు. కనీసం ఉక్కును కాపాడుకునేందుకు పోరాడలేదు. రాయలసీమ జిల్లా కర్నూలులో హైకోర్టు కల నెరవేరలేదు. వెనుకబడ్డ ప్రాంతాలు ఉత్తరాంధ్ర రాయలసీమల కు ప్రత్యేక ప్యాకేజీ అందనే లేదు. కృష్ణపట్నం ఓడరేవు చౌకగా అమ్మేశారు. తీర ప్రాంతమంతా కాలుష్య కారక ఫార్మా కంపెనీలు, ఇతరత్రా పరిశ్రమలతో మత్స్యకారులు, తీర ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నా పట్టింపు లేకుండా పోయింది. వీటికి తోడు అణువిద్యుత్ ప్రాజెక్టులు ఆంధ్ర ప్రజల నెత్తిన పెనుభూతంగా వేలాడు తున్నాయి. కులం ప్రాతిపదికన గ్రామాల్లో ఓట్లు చీల్చేస్తున్నారు. కులాలు, ప్రాంతాలుగా ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్నారు.అలాగే డబ్బులకు, మందు సీసాలకు ప్రజలు అమ్ముడు పోవడంతో ఓట్లను రాబట్టుకోవచ్చన్న దురాలోచనలో నేతలు ఉన్నారు. ఈ దుస్థితి నుంచి బయటపేడందుకు ప్రజలు ఆలోచన చేయాలి. తమ ఓటు విలువైందని గుర్తించాలి. తప్పకుండా ఓటు వేయడంతో పాటు సమర్థులా కాదా అన్న వివేచనతో ఓటు చేయాలి.

# కేంద్ర నిర్ణయాలతో ప్రజల్లో ఆందోళన

## మండిపడుతున్న ప్రజలు,ప్రతిపక్షాలు

## బిజెపి లక్ష్యంగా పోరాటంలో ముందున్న పార్టీలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్18:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలు ప్రజలను బతకలేకుండా చేస్తున్నాయి. దీంతో ప్రజల్లో ఆయా ప్రభుత్వాలపై తీవ్ర వ్యతిరేక స్పష్టంగా కనిపిస్తోది. ఈ క్రమంలో దేశ రాజకీయాల్లో ఇప్పుడు బిజెపిని ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. ఈ ఎన్నికల్లో కసలివచ్చే పార్టీలతో ఇండియా కూటమి పోటీ చేస్తోంది. తాజాగా వ్యవసాయ విధానంపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. సమాఖ్య స్ఫూర్తికి బిజెపి విఘాతం కలిగిస్తుందని విపక్ష పార్టీలు గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. సాగునీటి విధానాల్లో కేంద్రంలోని ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఉమ్మడి ఎపి నేతలు మండిపడుతున్నారు. 2,21,000 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉన్నా. 1,80,000 మెగావాట్లను మాత్రమే దేశం వినియోగించుకుంటోందని, సగం దేశం చీకట్లో మగ్గుతోందని ఆరోపిస్తున్నారు.. మిగులు విద్యుత్‌ను కూడా వినియోగించుకోలేని దౌర్భాగ్యంలో ఉన్నామని అంటున్నారు. దేశంలో 70వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నాయని, కానీ, సాగునీటిని పూర్తిగా వినియోగించుకోవడం లేదని మండిపడుతున్నారు. జాతీయ ప్రత్యామ్నాయం కోసం ఇదే సరైన సమయమని దేశంలోని అనేక పార్టీలు యోచిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఇందుకు వ్యూహం పన్నుతోంది. విద్యుత్ మీటర్ల బిగింపును ఇప్పటికే వ్యతిరేకి స్తున్నారు. టిఆర్ఎస్..దీనిపై ఘాటుగానే కేంద్రాన్ని తూర్పారబట్టింది. ఎపిలో మాత్రం విద్యుత్ మీటర్ల బిగింపును ప్రభుత్వమే ముందుకు తీసుకుని వెళుతోంది. వ్యవసాయం రాష్ట్రాల సబ్జెక్టు అయినా వాటిని సంప్రదించకుండా ఆర్డినెన్స్‌లు తేవడం సమాఖ్య వ్యవస్థకు విఘాతం అని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నాయి. రైతులను కార్పొరేట్లకు, పెట్టుబడి దారులకు బానిసలుగా మార్చేలా కేంద్రం కుట్రలుచేస్తోందని మండిపడుతున్నారు. రైతులకు ఇప్పుడు దక్కుతున్న కనీస మద్దతు ధర దక్కదు. ఆహార భద్రతకు ముప్పు తెస్తాయి. వ్యవసాయ రంగానికి, రైతులకు, ప్రజలకు నష్టం చేసే విధానాల వెనుక కార్పొరేట్ల ఆశ్రితపక్షపాతం కనిపిస్తోందని విపక్షాలు ముక్తకంఠంతో నినదిస్తున్నా కేంద్రం మెడలు వంచలేక పోతున్నాయి. తమది రైతు ప్రభుత్వమని చెబుతున్న వైసిపి...కేంద్రంలో బిజెపితో అంటకాగేందుకు, రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టేందుకు వెనుకాడడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు అధ్యక్ష పాలనకు బిజెపి పావులు కదుపుతోందన్న వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం జాతీయ పార్టీలే పోటీ చేసే అవకాశం ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికలకే ప్రాంతీయ పార్టీలు పరిమితం కావాల్సి ఉంటుంది. జాతీయ పార్టీలుగా పాలన చేసిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజల అవసరాలు గుర్తించడంలో విఫలమయ్యాయని ఇతర పార్టీలు పదేపదే విమర్శిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వంపై అందరికీ వ్యతిరేకత ఉన్నా గంట కట్టేదెవరన్న పద్ధతిలో రాజకీయాలు నడుస్తున్నాయి.

# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

## రైతులకు ఇబ్బంది రాకుండా చర్యలు

**సిద్దిపేట,ఏప్రిల్18:** జిల్లాలో అవసరమైన ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి వడ్లను కొనుగోలు చేయనున్నారు. అయితే ధాన్యం సేకరణకు గన్నీ బ్యాగులు అవసరం ఏటా కనిపిస్తూనే ఉంది. ఇప్పటికే కోతలు మొదలు కాగా ఈ నెలాఖరు, మే నెలలో కేంద్రాల్లోకి ధాన్యం అధికంగా వస్తుంది. అప్పటివరకు గన్నీ బ్యాగులు సరిపడా లేకుంటే ధాన్యం లిఫ్టింగ్‌కు కష్టాలు తప్పేలా లేవు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు మిల్లర్ల నుంచి పాత గన్నీ బ్యాగులను సేకరించనున్నారు. ఇవి ఇప్పటికే ఒకసారి ఉపయోగించినవి కావడంతో అందులో దెబ్బతిన్నవి ఉంటాయి. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు ధాన్యాన్ని కొంటామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. దీంతో యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో కొన్నాళ్లుగా నెలకొన్న అయోమయం నుంచి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై నిమగ్నమయ్యారు. వారం రోజుల్లో కొనుగోలు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యంగా వడ్ల కొనుగోలుపై దృష్టి సారించడంతో గన్నీ బ్యాగులకొరత నెలకొన్నది. జిల్లాలో నాట్లు ఆలస్యంగా వేయడంతో కొనుగోలు కేంద్రాలకు పది రోజుల తర్వాత నుంచే ధాన్యం పెద్దఎత్తున రావడం ప్రారంభమవుతుంది.

ప్రభుత్వం ఆగమేఘాల మీద ధాన్యం కొనుగోలు చేయాలని చూస్తున్నా ధాన్యం అధికంగా వస్తే లారీలోకి ఏవిధంగా లోడింగ్ చేస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో ఏర్పాటు చేయనున్న కొనుగోలు కేంద్రాలకు పంపిణీ చేస్తే ఏ కేంద్రాలకు సరిపోయేలా లేవు. ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం అని అధికారులు అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేపడతామన్నారు.

# జిల్లా వ్యాప్తంగా కొనుగోలు సెంటర్లు

**జగిత్యాల,ఏప్రిల్18:** జిల్లాలో మరో పక్షం రోజుల తర్వాత కోతలు ప్రారంభం అయి, కొనుగోళ్లు ఊపందుకోనున్నాయి. ఈ క్రమంలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం సేకరణలో గతంలో ఎదురైన సమస్యలు దృష్టిలో ఉంచుకొని సవాళ్లను అధిగమించేందుకు వీలుగా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా పౌరసరఫరా శాఖాధికారి పేర్కొన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులను సేకరించడానికి ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా రా రైస్ మిల్లులు, రైస్ మిల్లుల నుంచి సైతం గన్నీ బ్యాగులను సేకరించాలని భావిస్తున్నారు. దీంతో సమస్యలను చాలా వరకు అధిగ మిస్తామని అధికారులు ధీమాతో ఉన్నారు. ఎటువంటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన కేంద్రాలు ఏర్పాటు చేసుకు నేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పాటు ధాన్యం నాణ్యతను పరిశీలించేందుకు ఏఈ వోల ను వ్యవసాయ అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

# తెలంగాణలో రాజకీయ వేడి

## పరస్పర విమర్శలతో ఎదురుదాడి







**హైదరాబాద్,ఏప్రిల్18:** తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.కొత్తగా రాజకీయ పార్టీలు బలప్రదర్శనలతో ఎండాకాంలో వేడెక్కిస్తున్నాయి. ఎన్నికల కాలం కావడంతో ఓట్ల కోసం నేతలు ప్రజలను చేరుకుంటున్నారు. తమ పార్టీ విధానాలు చెబుతున్నారు. బిజెపి మోడీ ప్రధాని కావాలని కోరుకుంటోంది. కాంగ్రెస్ రాహుల్ ప్రధాని అవుతాడని అంటోంది. ఇరు పార్టీలు ఎవరికి వారు తమ పార్టీల ప్రత్యేకతను వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరుల ప్రచారం, .కాంగ్రెస్ , బిఆర్ఎస్ ప్రచారాలు కలసి రాజకీయ వేడి పుట్టిస్తున్నాయి. ఇంతకాలం బిఆర్ఎస్కు ప్రత్యామ్నాయం లేదనుకుంటున్న దశలో అనూహ్యంగాకాంగ్రెస్ దూసుకుని వచ్చి అధికారం చేజిక్కించు కుంది. దీంతో ఇప్పుడు తెలంగాణలో బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగం, ఫోన్ ట్యాపింగ్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక మరింత వేడి రాజుకుంది. అనూహ్యంగా ఒక్కసారిగా దూసుకుని రావడంతో రాజకీయాలు మారుతున్నాయి. ఆయన తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతానని అంటున్నారు. అయితే తాజా రాజకీయాలు ఏ మేరకు ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీరుస్తాయన్నది అంచనా వేయాల్సి ఉంది. వీరి పోరుబాటులో రాజకీయ రణాలు తప్పప్రజల ఆకాంక్షలు మాత్రం తీరడంలేదు. ఇంతకాలం అధికార బిఆర్ఎస్కు తిరుగు లేకుండా పోయింది. దీనికితోడు బిజెపి కేవలం విమర్శలకే పరిమితం కావడం మినహా ప్రజలపై పెద్దగా ప్రభావశీలంగా పనిచేయలేక పోయింది. వారు ఎంతగా ప్రయత్నించినా కేంద్ర నిర్ణయాలతో ప్రజలు వ్యతిరేకతను చూపుతున్నారు. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకునే ప్రతయ్నం తప్ప దేశంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు జరగుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. రేవంత్రెడ్డి సిఎం కావడంతో రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. దీంతో కాంగ్రెస్ రాజకీయాల్లో అనూహ్య మార్పులు కనిపించ బోతున్నాయి. యువకుడైన రేవంతం పట్ల యూత్ అట్రాక్ట్ అవుతోంది. కాంగ్రెస్లో ఉన్న గ్రూపులు కూడా సద్దుమణిగాయి. గతంలో లాగా గోచీ గుంజే ప్రయత్నాలు ఆదిలోనే అడ్డుకట్ట వేస్తున్నారు. ఎందుకంటే మారుతున్న రాజకీయ పరిణామ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా రేవంత్ సమీకరణాలను మార్చుకునే అవకాశం కనిపిస్తూ ఉంది. యూత్లో మంచి పాలోయింగ్ ఉండడం, మాస్ లీడర్గా పేరుండడం, మంచి వక్త కావడం ఆయనకు కలసి వచ్చే అవకాశంగా మారింది. అంతే గాకుండా కాంగ్రెస్ను వీడిని వారు సైతం వెనక్కి వచ్చేలా ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ అసంతృప్తులు కూడా ఇప్పుడు రేవంత్ను అనుసరించడం తప్ప చేసేదేమీ లేదు. అలాగే వైఎస్ అభిమానులు కూడా రేవంత్ వెంటే ఉండడానికి ఇష్ట పడతారు. ఇకపోతే తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉన్న అనేకమంది ఉద్యమకారులు, యువత, నిరుద్యోగులు ఇప్పుడు రేవంత్కు జై కొడుతున్నారు. ఉద్యమ సమయంలో అందరినీ కదిలించిన ప్రొఫెసర్ కోదండరామ్ సైతం కాంగ్రెస్ పక్షంలో ఉన్నారు. దోపిడీ నుంచి రైతులకు రక్షణ కోసం కొత్త ఉద్యమానికి అందరూ ఏకం కావాలని కోదండరామ్ అంటున్నారు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ రాజకీయ వ్యూహాలన్నీ ఎదరుతిరిగాయి. అధికారం కోల్పోవడంతో ఎదుటి పక్షాలను దునుమాడే లక్ష్యంతో బిఆర్ఎస్ గతంలో ఎప్పుడూ లేనంతగా దృష్టి సారించింది. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహాత్మకంగా అడుగుల వేసేలా పార్టీ శ్రేణులను కెసిఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. రైతులకు మద్దతుగా నిలవడం వంటి నిర్ణయాలు కూడా రాజకీయంగా కలసివచ్చేవే. అయితే కెసిఆర్ ఇప్పుడు తాజా రాజకీయల నేపథ్యంలో మరోమారు చురుకుగా వ్యవహరించడం అవసరమని గుర్తించారు. తద్వారా జాతీయ రాజకీయాలపై ఫోకస్ పెడతారా లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం.

# జిల్లాలో ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

**మంచిర్యాల,ఏప్రిల్18:** పంట చేతికి వచ్చేందుకు ఇంకా సమయం ఉన్నందున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.. ధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలకు అవసరమయ్యే గోనె సంచులు సమకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. దొడ్డు రకం కొనేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున సకాలంలో అన్ని ఏర్పాట్లు చేసేందుకు కృషి చేస్తామన్నారు.గత యాసింగితో పోలిస్తే గణనీయంగా వరిసాగు పడిపోయింది. యాసంగి సీజన్కు సంబంధించి జిల్లాలో ముందుగా సాగు చేసిన చోట అక్కడక్కడా వరి కోతలు ప్రారంభంకాగా, పూర్తిస్థాయిలో కోతలు చేపట్టేందుకు మరో 20 రోజులు పట్టే అవకాశాలు ఉన్నాయి.ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. కోతలు ఊపందుకునే సమయానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# నిప్పుల కొలిమిలా తెలంగాణ

## మండుటెండలతో భీతిల్లుతున్న ప్రజలు



**ఆదిలాబాద్,ఏప్రిల్18:** మండుటెండలతో తెలంగాణ జిల్లాలు నిప్పుల కొలిమిగా తయార య్యాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు విలవిల్లాడుతున్నారు. ఏప్రిల్లోనే ఎండలు అధికంగా ఉండడంతో వచ్చే నెలలో పరిస్థితిని ఊహించుకుని జనం భీతిల్లుతున్నారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు గరిష్ఠం 42 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, వీధులన్నీ బోసిపోయి కర్ఫ్యూను తలపిస్తున్నాయి. ఉపాధిహామీ, ఇతరత్రా పనులకు వెళ్లే కూలీలు ఎండ వేడిమికి తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర ఎండలకు తోడు వేడిగాలులు వీస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. రోజురోజుకు అధికమవుతున్న ఉష్ణోగ్రతలతో నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మధ్యాహ్నం 11 గంటల తర్వాత జనం బయటకు రావాలంటే బెంబేలెత్తుతున్నారు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఎండతీవ్రత తగ్గకపోవడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. రోడ్లపై చిరువ్యాపారులు సైతం సూర్యుడి ధాటికి బయటకు రావడం లేదు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు జనం శీతలపానీయాలు సేవిస్తున్నారు. దీంతో జ్యూస్పాయింట్లు కిక్కిరిసి కనిపిస్తున్నాయి. ‌‌భానుడి భగభగలకు జనం ఇంటికే పరిమితమవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండడంతో ఏసీలు, కూలర్ల వాడకం పెరిగిపోయింది. కొందరు పాత వాటిని బయటకు తీసి వాడుతుండగా, లేనివారు షాపులకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారు. తద్వారా జిల్లాల్లో విద్యుత్ వాడకం పెరుగుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎండలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. ఇక మధ్యాహ్నం పరిస్థితి ఊహికందడం లేదు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నెత్తిమాడు పగిలిపోతుందా అన్నట్లుగా ఎండ తీవ్రత ఉంటోంది. సూర్యుడి ప్రతాపానికి తోడు వడగాల్పులు వీస్తుండడంతో ప్రజలు బయట ఎక్కువ సేపు ఉండలేక పోతు న్నారు. నగరంలో మధ్యాహ్నం రోడ్లు బోసిపోతున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు రావాలను కునే జనం గొడుగులు, టోపీలు, స్కార్ఫ్లు ధరిస్తున్నారు. అయినా పలు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎండ తీవ్రత ధాటికి ప్రజలు చల్లటి పానీయాల కోసం పరుగులు తీస్తున్నారు. చెరుకు, నిమ్మకాయ, బత్తాయి, కొబ్బరి బొండాలు, ఇతరత్రా పండ్ల రసాలు అధికంగా సేవిస్తున్నారు. వడగాలులు వీస్తుండడంతో డయేరియా, డీహైడ్రేషన్ లాంటి రోగాల బారిన పడే అవకాశముందని వైద్యులు హెచ్చరి స్తున్నారు. ఎక్కువసేపు ఎండలో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉందని అంటున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగనుంది.

# అరకులో త్రిముఖ పోటీ

## - మరోమారు పోటీపడుతున్న గీత - గట్టి పోటీ ఇస్తున్న సిపిఎం



విజయనగరంత,ఏప్రిల్18: అరకు పార్లమెంటు నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. వైసిపి, బిజెపి, సిపిఎం అభ్యర్థుల మధ్య జరిగే పార్లమెంటు పోరుపై సర్వత్రా చర్చ జరుగుతోంది. అరకు నుంచి మాజీ ఎంపి గీత పోటీ చేస్తున్నారు. ఆమెకు బిజెపి టిక్కెట్ కేటాయించింది. ఇటీవల ఆమె పలు భూ కుంభకోణాల్లో చిక్కుకుంది. అయితే అవి తెలంగాణలో కావడంతో ఇక్కడ ప్రభావం చూపవన్న ధీమాలో ఉన్నారు. ఈ లోకసభ నియోజకవర్గం ఎస్టిలకు రిజర్వు కావడంతో దీనిలో పాలకొండ, కురుపాం, పార్వతీపురం, సాలూరు, అరకు, పాడేరు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని అసెంబ్లీ సెగ్మెంట్లతో కూడి ఉన్న ఈ ఎంపి నియోజకవర్గం భౌగోళికంగా చాలా పెద్దది. ఇక అభ్యర్థుల విషయానికొస్తే.. వైసిపి ఎంపి అభ్యర్థిగా గుమ్మ తనూజరాణి, బిజెపి అభ్యర్థిగా కొత్తపల్లి గీత, సిపిఎం అభ్యర్థిగా పాచిపెంట అప్పలనర్స బరిలో ఉన్నారు. టిడిపి, జనసేన బిజెపి కూటమి నుంచి పోటీ చేస్తున్న కొత్తపల్లి గీతపై గిరిజనుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆమె గిరిజనేతరురాలు అని, అవినీతిపరురాలు అని ఆదివాసీల్లో ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఒక దఫా ఎంపిగా ఎన్నికై తమను పట్టించుకోలేదన్న విమర్శలు ఆమెపై ఉన్నాయి. వైసిపి నుంచి అరకు ప్రస్తుత ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ కోడలు డాక్టర్ గుమ్మ తనూజరాణి బరిలో ఉన్నారు. ఆమె రాజకీయాలకు పూర్తిగా కొత్త. సిపిఎం అభ్యర్థిగా బరిలో ఉన్న పి అప్పలనర్స ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

విద్యార్థి దశ నుంచీ ఆయన ఉద్యమాల్లో ఉండటంతో ఈ ప్రాంతంలో ఆయనంటే తెలియనివారు లేరు. గిరిజన హక్కులపై ఆయన గట్టిగా గళమెత్తుతారన్న నమ్మకం ఆదివాసీల్లో ఉంది. పాడేరు నియోజకవర్గానికి సంబంధించి వైసిపి అభ్యర్థిగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు, టిడిపి అభ్యర్థిగా కిల్లు వెంకట రమేష్ నాయుడు, కాంగ్రెస్ అభ్యర్థిగా శతక బుల్లిబాబు పోటీ చేయనున్నారు. ఈ ముగ్గురు ముమ్మర ప్రచారంలో వారున్నారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్ఛార్జి గిడ్డి ఈశ్వరికి టికెట్ దక్కకపోవడంతో ఆమె ఇండిపెండెంటుగా పోటీ చేస్తారని ప్రచారం సాగుతోంది. అదే జరిగితే కూటమి అభ్యర్థికి తలనొప్పి తప్పదు. రంపచోడవరం నియోజకవర్గానికి సంబంధించి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా మిరియాల శిరీషా దేవిని టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఆమె రాజకీయాలకు పూర్తిగా కొత్త. పార్టీ కోసం ఐదేళ్లపాటు కష్టపడిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరిని కాదని కొత్త వ్యక్తికి సీటు ఎలా కేటాయిస్తారని రాజేశ్వరి మద్దతుదారులు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అధిష్టానం ఈ టికెట్పై పునరాలోచిస్తున్నట్టు తెలుస్తోంది. అల్లూరి జిల్లాలో అరకు, పాడేరు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. గతంలో వీటిని వైసిపి కైవసం చేసుకుంది. ప్రస్తుతం అరకు అసెంబ్లీ నుంచి వైసిపి అభ్యర్థిగా రేగం మత్స్యలింగం, కూటమి అభ్యర్థిగా బిజెపి నుంచి పాంగి రాజారావు బరిలో ఉన్నారు. బిజెపి అభ్యర్థికి టిడిపి శ్రేణులు సహకరించే పరిస్థితి కనిపించడం లేదు. తొలుత ఈ సీటును టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు దొన్ను దొరకు కేటాయించారు. ఆయన రెండు నెలలు పాటు ప్రచారం కూడా చేసుకున్నారు. ఆయన్ను కాదని తాజాగా బిజెపి అభ్యర్థి పాంగి రాజారావును కూటమి తరఫున ప్రకటించారు. ఆయనకు ఎన్నికల్లో సహకరించేది లేదని టిడిపి కార్యకర్తల సమావేశంలో దొన్నుదొర, పలువురు సర్పంచ్లు, ఎంపిటిసిలు తేల్చి చెప్పేశారు. దొన్నుదొర ఇండిపెండెంటుగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. వైసిపి అభ్యర్థి రేగం మత్స్యలింగం పార్టీలో గ్రూపుల పోరుతో సతమతమవుతున్నారు. ఇండియా వేదిక తరఫున కాంగ్రెస్ నుంచి శెట్టి గంగాధర స్వామి బరిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధమైన సివేరి అబ్రహం కూడా ప్రభావం చూపుతారు. ఆయన మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ కుమారుడు. టిడిపి టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. వైసిపి అభ్యర్థిగా సిట్టింగు ఎమ్మెల్యే నాగులాపల్లి ధనలక్ష్మి బరిలో ఉన్నారు. ఆమెపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్న విమర్శలు ఉన్నాయి. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ఆమె ఎటువంటి కృషీ చేయకపోవడంతో ప్రచారానికి వెళ్లినప్పుడు కొన్నిచోట్ల నిరసన వ్యక్తమవుతోంది.

# ధరాఘాతంతో ప్రజల ఇక్కట్లు

## వైకాపాను పారదోలితేనే ముక్తి: లోకేశ్

**గుంటూరు,ఏప్రిల్18:** పన్నులు, సెస్సుల పేరుతో ప్రతి రోజూ ధరలు పెంచుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజలను ప్రభుత్వం బాదేస్తోందని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. నిత్యావసర సరుకులు, వంట నూనెలు, గ్యాస్ సిలిండర్లు, బస్సు, విద్యుత చార్జీలు, డీజిల్ పెట్రోలు.. ఇలా అన్నింటి మీద వరుస బాదుళ్లతో ప్రభుత్వం పేదల్ని ఇబ్బంది పెడుతోందంటూ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్, బస్సు చార్జీల నుంచి ఉపశమనం పొందాలంటే వైకాపాను గద్దె దించాలని టిడిపి పిలుపునిచ్చింది. ఒక్క అవకాశమంటూ గద్దెనెక్కిన జగన్రెడ్డి ప్రజల నడ్డివిరుస్తున్నారని అన్నారు. బస్సు, విద్యుత్ చార్జీలతోపాటు, నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం దారుణమన్నారు. సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని చీకటి ఆంధ్రప్రదేశ్గా మార్చేశారని తెలుగు దేశం ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, విద్యుత్ కోతలు లేకుండా చూడాలంటే టిడిపికి అధికారం కట్టబెట్టాలని అన్నారు. గతంలో టీడీపీ అధికారం లో ఉన్నప్పుడు 24 గంటలు కరెంటు అందుబాటులో ఉండేదని.. నేడు వైసీపీ ప్రభుత్వంలో కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెంచిన ఆర్టీసీ బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందుబాటులోకి రావాలంటే.. మళ్లీ చంద్రబాబునాయుడునే ముఖ్యమంత్రిగా చేయాలని అన్నారు.

# ఎస్సీ సబ్ప్లాన్ నిధులకు ఎసరు

## - నవరత్నాల పేరిట పందేరంతో ఓటు బ్యాంక్ - వైకాపా ఓడిస్తేనే ప్రజలకు మేలన్న టిడిపి

**విజయవాడ,ఏప్రిల్18:** నవరత్నాల పేరిట డబ్బు పంచుతున్నామని చెప్పి ఎస్సీ సబ్ప్లాన్ కేటాయింపులు ఎత్తివేశారని టిడిపి విమర్శల చేస్తోంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు నిలిచిపోయింది. ఫలితంగా దళితులకు ఉన్నవి కూడా పోయాయని టిడిపి నేత నక్కా ఆనంద్బాబు మండిపడుతున్నారు. మరోవైపు ఈ ప్రభుత్వం తమదే అని భావిస్తున్న దళితులకు గ్రామాలలో పెత్తందార్ల నుంచి పరాభవం ఎదురవుతోంది. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి. విద్యావంతులైన దళితులు ఇప్పుడిప్పుడే వాస్తవాలను గ్రహిస్తున్నారు. వీరంతా రేపటి ఎన్నికల్లో జగన్ నిజస్వరూపం గమనిస్తారని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన పెంపొందించాలన్న సదుద్దేశంతో ఏర్పాటుచేసిన డ్వాక్రా గ్రూపులను కూడా సంక్షేమం పేరిట నిర్వీర్యం చేస్తున్నారని టిడిపి నేతలు విరుచుకుపడుతున్నారు. డ్వాక్రా గ్రూపుల విషయంలో టిడిపి ముందు నుంచి పట్టుదలగా పనిచేసింది. వారే తమ ఓటుబ్యాంకుగా భావించింది. అయితే సిఎం జగన్ ఇప్పుడు మరో రకంగా వారికి అండగా నిలుస్తున్నారు.

అయితే విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, మద్యం ధరలు భారీగా పెంచి, నవరత్నాల పేరుతో పంచుతున్నారని టిడిపి విమర్శలు చేస్తోంది. ఇవన్నీ కూడా ఎన్నికల్లో ప్రభావం చూపుతాయని నక్కా ఆనంద్ బాబు అన్నారు. ఉత్పాదక రంగాలపై ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోవడం వల్ల రెవెన్యూ లోటు భారీగా పెరిగిపోతుంది. ఆ పరిస్థితి ఏర్పడితే జీఎస్డీపీ పడిపోయి అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తోంది. ఓటు బ్యాంకును తీర్చిదిద్దు కోవడానికై ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా పంచిపెట్టడం పరికాదని విమర్శలు వస్తున్నాయి. డ్వాక్రా మహిళలను సొంత కాళ్లపై నిలబడకుండా చేసి ప్రభుత్వ సాయం కోసం అర్రులు చాచేలా చేస్తున్నారని మండిపడుతున్నారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో చంద్రబాబు ప్రభుత్వం రెండు లక్షల కోట్లు అప్పు చేసిందని జగన్ విమర్శించారు. ఇప్పుడు ఏడాదికే లక్ష కోట్లు అప్పు చేశారని టిడిపి అంటోంది. ఆదాయం పాత అప్పుల వడ్డీ చెల్లించడానికి కూడా సరిపోదని అంటున్నారు. ప్రతిపాదిత నీటి ప్రాజెక్టులతో పాటు అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఎక్కడివక్కడే నిలిచి పోతాయని హెచ్చరిస్తున్నారు.

# అంగన్వాడీల్లో కరెంట్ లేక అవస్థలు

**కర్నూలు,ఏప్రిల్18:** అంగనవాడీ కేంద్రాల్లో చిన్నారులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సగానికి పైగా సెంటర్లలో ఫ్యాన్లు లేవు. కొన్ని కేంద్రాల్లో ఫ్యాన్లు ఉన్నా విద్యుత కనెక్షనలు లేకపోవడంతో గాలి ఆడక చిన్నారులు అల్లాడుతున్నారు. మరోవైపు వీరికి వేసవి సెలవులు కూడా లేవు. కొన్ని కేంద్రాల్లో విద్యుత కనెక్షన్లు లేకపోవడంతోపాటు ఇరుకు గదుల్లో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాల మాదిరిగా అంగనవాడీ కేంద్రాల సమయాన్ని కుదించాలి. అలాగే వేసవిలో కేంద్రాలకు సెలవు ప్రకటించాలి. ఎండవేడిమికి ఉక్కపోతతో చిన్నారులు, వర్కర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సొంత భవనాలు నిర్మించి ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి. చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాల తరహాలో అంగనవాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా మధ్యాహ్నం 11.30 గంటల వరకు కాకుండా ఒంటి గంట వరకు కేంద్రాలు నిర్వహిస్తుండటంతో చిన్నారులు ఎండ వేడిమికి తట్టుకోలేపోతున్నారు. అందులో పని చేసే వర్కర్లకు మాత్రం వేసవిలో 15 రోజులకు ఒకరు చొప్పున విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల తరహాలో అంగనవాడీ కేంద్రాల సమయాన్ని కుదించి వేసవిలో కూడా సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎపిలో విస్తృతంగా సోదాలు...భారీగా లిక్కర్ డంప్ స్వాధీనం

**ఒంగోలు,ఏప్రిల్18:** దేశవ్యాప్తంగా ఎన్నికల వేళ సోదాలు విస్తృతంగా చేపట్టారు. ఎన్నికల్లో డబ్బుతో పాటు మాదక ద్రవ్యాలు, ఇతర తాయిలాల ప్రభావాన్ని నిరోధించేందుకు శక్తికి మించి పని చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీలో చేపట్టిన తనిఖీల్లో.. ప్రకాశం జిల్లాలో అక్రమంగా పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన లిక్కర్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్శి నియోజకవర్గం ముండ్లమూరులోని గవర్నమెంట్ మద్యం షాపు నుంచి కారులోకి మద్యం కేసులు డంప్ చేస్తుండగా.. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ దాడి చేసి 20 కేసులను పట్టుకున్నారు. కారు డ్రైవర్ శ్రీరామ్ కొండయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా.. మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ పరిధిలోని లక్ష్మీనగర్కు తీసుకెళ్తున్నట్లు చెప్పాడు. ఆ ప్రాంతంలో నివాసం ఉండే ఈరంరెడ్డి మాలకొండారెడ్డి ఇంట్లో తనిఖీ చేయగా 223 లిక్కర్ కేసులు బయటపడ్డాయి. ముండ్లమూరు, పెదఉల్లగల్లు, మారెళ్ల గ్రామాల్లోని గవర్నమెంట్ లిక్కర్ షాపుల నుంచి ఈ మద్యాన్ని నిందితులు సేకరించారు. ఈ స్కెచ్కు సూత్రధారిగా భావిస్తున్న మేడం రమణారెడ్డి, లిక్కర్ నిల్వ చేసిన మాలకొండారెడ్డి, మద్యం రవాణా చేసేందుకు యత్నించిన డ్రైవర్ కొండయ్య, వీరికి సహకరించిన చిన్నబాల అనే వ్యక్తి, మూడు షాపుల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లు గండి జక్రయ్య, షేక్ అంజిబాబు, గోపిరెడ్డి వెంకటరెడ్డిలతో పాటు ఆరుగురు సేల్స్మన్పై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్సునీల్ వెల్లడించారు. రమణా రెడ్డి, అంజిబాబులు తప్ప మిగిలిన వారిని అరెస్టు చేశామన్నారు. 11,825 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.20.63 లక్షలు ఉంటుందని అధికారులు వివరించారు. ప్రభుత్వం అక్రమ నిల్వ, సరఫరాపై సీరియస్గా ఉందని.. పైగా ఎన్నికల సీజన్ నడుస్తుందని? ఎవరు తప్పుడు పనులు చేసినా కఠిన సెక్షన్లు పెట్టి లోపల వేస్తామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ధన బలానికి, జన బలానికి
# మధ్య పోరాటం

- రెండు దశాబ్దాలుగా మెదక్ సమస్యలపై పోరాడుతున్న
- దేశంలో మూడో సారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం
- బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు
- మెదక్ బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- నామినేషన్ కు ముందు తల్లిదండ్రుల ఆశీర్వాదం
- స్వయంగా కారు నడిపి ఆర్వో కార్యాలయానికి వెళ్లిన రఘునందన్






**మెదక్ :**

మెదక్ లో జరుగుతున్న ఎన్నికలు ధన బలానికి, జన బలానికి మధ్య జరుగుతున్న పోరాటమని, బీఆర్ఎస్ అభ్యర్థి ధన బలాన్ని నమ్ముకుంటే, తాను జన బలాన్ని నమ్ముకున్నానని బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. గురువారం మెదక్ కలెక్టరేట్ లో బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కు ముందు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ బాల రాముడి ఆశీర్వాదం కోరుతూ పాదాల వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి ఎన్నికల యుద్ధంలోకి దిగుతున్నట్టు తెలిపారు. జిల్లాకు సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. రెండు దశాబ్దాలుగా జిల్లాలో పోరాటం చేస్తున్నానని గుర్తు చేశారు. నోట్ల కట్టలు, అధికార దుర్వినియోగంతో కొందరు గెలవాలని చూస్తున్నారని, అలాంటి వారికి ఎంపీ ఎన్నికల్లో ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. మూడవ సారి ప్రధాని గా గెలిచి మరింత అభివృద్ధి దిశగా దేశాన్ని తీసుకువెళ్తారని తెలిపారు. ప్రజల కోసం పోరాటం చేస్తున్న తనను గెలిపిస్తే వారి గొంతుకగా నిలుస్తానన్నారు.



**స్వయంగా కారు నడిపిన రఘునందన్...**

ఎంపీ ఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు ఐదు గురిని మాత్రమే అనుమతిస్తున్నారు. గురువారం బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు మెదక్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లగా అక్కడి సిబ్బంది నామినేషన్ వేసేందుకు ఐదుగురికి మాత్రమే అనుమతి ఇచ్చారు. దీంతో ఆయన తన కారు డ్రైవర్ ను దింపేసి స్వయంగా కారు నడుపుతూ ఆర్వో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, అసెంబ్లీ ఇంచార్జి పంజా విజయ్ కుమార్, బీజేపీ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతం.. పోస్టు కార్డు ఉద్యమం



- సిద్దిపేటలో కొనసాగుతున్న పోస్టు కార్డు ఉద్యమం
- సీఎం కు లేఖలు రాస్తున్న అన్నదాతలు



**సిద్దిపేట:**

రైతులకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట అన్నదాతలు చేపట్టిన పోస్టు కార్డు ఉద్యమం ఉధృతమైంది. రోజు రోజుకు రైతులు సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ లు రాస్తున్నారు. గురువారం సిద్దిపేట మండలంలోని తోర్నాల, బుస్సాపూర్, నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ వద్ద సెంటర్ లో రైతులు సీఎం కు లేఖలు రాశారు. అన్నదాతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజాస్వామ్య

# వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- మెదక్ ఎంపీ అభ్యర్థి కి బీ ఫామ్ అందజేత

**సిద్దిపేట:**

మెదక్ బీఆర్ఎస్ కు కంచుకోట అని, మెదక్ లో వెంకట్రామిరెడ్డి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా గెలుపు ఖాయమైందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన ఎంపీ అభ్యర్థుల సమావేశంలో మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి కి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భీ ఫామ్ అందించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉంది, పని మంతునిగా నీకు ప్రజల్లో మంచి పేరుందని, వెంకట్రామ్ ఎంపీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తావని పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు వెంకట్రామిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేసీఆర్, హరీశ్ రావు ల ఆశీస్సులు, మెదక్ ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలుపొందుతానని ఆశాభావం వ్యక్తం చేశారు.




# విద్యార్థినులకు కంటి వైద్య పరీక్షలు

### 35 మందికి కళ్ళజోళ్ళు పంపిణీ



**పినపాక, ఏప్రిల్ 18, క్విక్ టు డే న్యూస్ :** విజయవంతంగా నడుస్తున్న పాఠశాల విద్యార్థుల కంటి వైద్య శిబిరాల లో ఇప్పటివరకు 1470 మంది విద్యార్థిని విద్యార్థులకు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని నేత్ర వైద్య సహాయకులు జి సంజీవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వ తారీఖున మొదలైన సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్,మైనార్టీ వెల్ఫేర్, కమిషనర్ల ఆధ్వర్యంలో మణుగూరు పట్టణానికి చెందిన కేజీబీవీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఐతే నేటికీ 1470 మందికి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 35 మంది విద్యార్థిని విద్యార్థులకు కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందని అన్నారు. వైద్య శిబిరాలలో డాక్టర్ గోపిలాల్, నేత్ర వైద్యాధికారి జి.సంజీవరావు ఆర్బిఎస్కే మెడికల్ టీం హాస్టల్ వార్డెన్ లు శ్రీవిద్య, శ్రీదేవి హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల రాముడికి పట్టు వస్త్రాలు సమర్పించిన గవర్నర్ రాధాకృష్ణన్

**పినపాక, ఏప్రిల్ 18, క్విక్ టు దే న్యూస్ :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్యక్షేత్రంలో గురువారం కన్నుల పండువగా శ్రీరాముడి మహా పట్టాభిషేకం భక్తుల మధ్య మహోత్సవంతో పులకించింది. భక్తజనం శ్రీరామ నామాలు పఠిస్తూ ఉత్సవాలన్ని కనులారా వీక్షించి తన్మయత్వం పొందారు. ప్రధానాలయంలో ప్రత్యేక పూజలు అందుకున్న భక్తులు స్వామివారి కల్యాణ మూర్తులను ఊరేగింపుగా యాగశాల వద్దకు తీసుకొచ్చి శ్రీరామ షడక్షరి మంత్రాలను పఠించారు. [illegible] మహాక్రతువులో భాగంగా సామూహిక పారాయణం చేశారు. స్వర్ణ సార్వభౌమ వాహనంపై దేవదేవుడు మిథిలా మండపానికి రావడంతో ఆ ప్రాంతమంతా శ్రీరామనామ స్మరణతో మారు మ్రోగింది. మహా పట్టాభిషేక విశిష్టతను వైదిక పెద్దలు స్పష్టంగా వివరించారు. రాములవారి పట్టాభిషేక మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు.



## శ్రీరామ పట్టాభిషేకానికి హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### ఎమ్మెల్యే పాయం ను శాలువాతో సన్మానించిన లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు పిల్లారి శెట్టి హరిబాబు





**పినపాక, ఏప్రిల్ 18, క్విక్ టు దే న్యూస్ :** మణుగూరు మండలానికి చెందిన భగత్ సింగ్ నగర్, పైలెట్ కాలనీ గాంధీనగర్ ప్రాంతాలలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వినుపాక నియోజకవర్గం శాసనసభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ. శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మణుగూరు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు సత్య భాస్కర విద్యాసంస్థల అధినేత పిల్లారి శెట్టి హరిబాబు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మణుగూరు మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## బిఆర్ఎస్‌తో టచ్‌లో

ఇప్పటి వరకు 8 లోక్‌సభ సీట్లలో గెలుస్తామని సర్వేలు చెబుతున్నాయి. మరో మూడు స్థానాల్లో విజయావకాశాలు ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కు 111 మంది ఎమ్మెల్యేలు ఉన్నప్పుడే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనేందుకు బిజెపి నేతలు ప్రయత్నించారన్నారు. తాము దొరక బట్టుకున్నామని అందుకే మోదీ కక్ష కట్టారని కేసీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేసేందుకు పోలీసుల్ని పంపామని .. అందుకే అమిత్ షా, మోదీ కక్ష కట్టి.. కవితను అరెస్టు చేయించార న్నారు. లిక్కర్ కేసు ఉత్తదేనని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళంలో పడుతుందని జోస్యం చెప్పారు. భవిష్యత్ మనదేనని పార్టీ నేతలకు కేసీఆర్ భరోసా ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

## దేశంలో టెస్లా

మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలను సూచించినట్లు సమాచారం. వీటిని ఏర్పాటు చేసే ప్రాంతాలపై కూడా వీరు చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం భారత్ లో ఈవీ తయారీలో టాటా గ్రూప్ టాప్ లో ఉంది. అయితే గతేడాది దేశంలో ఈవీల అమ్మకాలు కేవలం 3 శాతం మాత్రమే. కాగా, భారత్ మాత్రం 2030 నాటికి దేశంలో వీటి అమ్మకాలను 30 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అమెరికా, చైనాలో టెస్లా కార్ల అమ్మకాలు నెమ్మదించడంతో మస్క్ చూపులు.. అభివృద్ధి భాటలో దూసుకుపోతున్న భారత్ పై పడ్డాయి. దీంతో గత కొన్నేళ్లుగా టెస్లా అమ్మకాలను భారతీయ మార్కెట్లోకి ప్రవేశ పెట్టాలని మస్క్ ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం భారత్ స్వదేశీ ఉత్పత్తులను పెంచడానికి ప్రయత్నాలు చేస్తోంది.

## వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

ప్రత్యేక పూజలు చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో రమాదేవి గవర్నర్‌కు స్వాగతం పలికారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఆ తర్వాత గవర్నర్ మిథిలా ప్రాంగణానికి చేరుకుని మహా పట్టాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి పట్టువస్త్రాలు గవర్నర్ సమర్పించారు. ఇలా వరుసగా రెండోరోజూ భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. భద్రాచల పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. కాగా బుధవారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. కల్యాణ వేదికపై వధూవరులుగా జానకిరాములు ఆసీనులయ్యారు.

## 12 ఎంపి స్థానాలు

తిలక్‌ను గెలిపించాలని కోరారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని.. ఈ విషయంలో తనకు పూర్తి విశ్వాసముందన్నారు. కాంగ్రెస్ ఏం చేసినా తమ గెలుపును ఆపలేదని చెప్పారు. ఈటల రాజేందర్ నామినేషన్ ర్యాలీలో భాజపా కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈటల తన నివాసం నుంచి పార్టీ ముఖ్యనేతలతో కలిసి ఊరేగింపుగా బయల్దేరారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. నామినేషన్ దాఖలు చేసేందుకు ఈటల రాజేందర్‌తో పాటు మరో నలుగురు నేతలను మాత్రమే లోపలికి అనుమతించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా లోక్‌సభ ఎన్నికల్లో తన గెలుపును ఎవరూ ఆపలేరని కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం నాడు ప్రజానివేదికలో భాగంగా కార్యకర్తలతో సమావేశం అయ్యారు. లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ పార్టీ కేడర్‌కు దిశానిర్ధేశర చేశారు.

## భువనగిరిలో గెలిస్తేనే కిక్కు

కోమటిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను బీఆర్ఎస్ పదేళ్ళు పాలించి అప్పుల రాష్ట్రంగా చేశారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయమన్నారు. కేసీఆర్ కాళ్ళ దగ్గర తన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్ళా తమ గురించి మాట్లాడేది అంటూ విరుచుకుపడ్డారు. పదవుల కోసం కొట్లాడే వాళ్లం కాదన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు కండువాలు జేబుల్లో పెట్టుకుని తిరుగుతున్నారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీని కాదు తనను చూసి ఓటేశారని చెప్పారు.

## నగరంలో ఒక్కసారిగా

వర్షాలు కురిసాయి. ఉప్పల్, చిలుకానగర్, మల్లాపూర్, నాచారం, చెంగిచెర్ల, కీసర, కొంపల్లి,చర్లపల్లి, కాప్రా, కుషాయిగూడ, జవహర్ నగర్, నేరేడుమెట్, ఈసీఐఎల్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలోని మిగతా ప్రాంతాల్లో కూడా వర్షం పడే అవకాశం ఉంది. దీంతోపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వాతావరణ శాఖ తెలిపింది.

## కార్పోరేట్ల కొమ్ముకాస్తున్న మోడీ

ఉన్నాయన్నారు. ఒకటి బిలియనీర్లకు మాత్రమే సంబంధించింది. ఇక్కడ వారు కలలను నెరవేర్చుకోగలరు. మరొకదానిలో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారు అని అన్నారు. మన దేశంలో 70 కోట్ల కంటే ఎక్కువ సంపద ఉన్నవారు 22 శాతం మంది మాత్రమే ఉన్నారు. అలాగే రోజుకు రూ.100 కంటే తక్కువ సంపాదించే వారు 70 కోట్ల మంది ఉన్నట్లు రాహుల్ గాంధీ చెప్పారు. తన ప్రసంగంలో పేద, మధ్యతరగతి ప్రజలు చెల్లించే పన్నులను గురించి వ్యాఖ్యానించారు. భారతదేశంలో అత్యంత పేద వ్యక్తి గౌతమ్ అదానీ అని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 మంది భారతీయుల 16 లక్షల కోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# చెన్నై సూపర్ కింగ్స్‌కు భారీ ఎదురు దెబ్బ

## సీజన్ మొత్తానికి దూరమైన డెవాన్ కాన్వే



ఐపీఎల్ 2024 సీజన్ లో వరుస విజయాలతో దూసుకెళుతోన్న చెన్నై సూపర్ కింగ్స్ కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. గతేడాది ఆ జట్టు ఛాంపియన్ గా నిలవడంలో కీలక పాత్ర పోషించిన ఓ స్టార్ ప్లేయర్ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. సీజన్ ప్రథమార్ధంలో ఆడడని ఈ డ్యాషింగ్ బ్యాటర్ ఇప్పుడు ఏకంగా సీజన్ నుంచి తప్పుకుని చెన్నైకు బిగ్ షాక్ ఇచ్చాడు. డెవాన్ కాన్వే గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో లీగ్‌కు దూరమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ ప్రారంభానికి ముందు డెవాన్ కాన్వే బొటన వేలికి గాయం కావడంతో, అతను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. సర్జరీ తర్వాత కొన్ని వారాల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి ఉంటుందని తెలిసింది. దీంతో అతను ఐపీఎల్ 2024 ప్రథమార్ధంలో కూడా ఆడలేకపోయాడు. కనీసం ఐపీఎల్ రెండో అర్ధభాగంలో ఈ కివీస్ బ్యాటర్ జట్టులో కనిపిస్తాడని అభిమానులు ఆశించారు. అయితే ఇప్పుడు కాన్వే సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. అతని స్థానంలో ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ గ్లీసన్‌ను %జూఖ% నియమించుకుంది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ఒక బ్యాటర్ ఐపీఎల్‌కు దూరమైతే అతని స్థానంలో మరో బ్యాటర్ ను జట్టులోకి తీసుకుంటారు. కానీ %జూఖ% ఫ్రాంచైజీ, భిన్నంగా ఆలోచించి బ్యాటర్ కు బదులుగా ఒక బౌలర్‌ను జట్టులోకి తీసుకుంది. %జూఖ% జట్టులో చేరిన రిచర్డ్ గ్లీసన్ ఫాస్ట్ బౌలర్. 2022లో భారత్‌పై అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. తన అరంగేట్రం మ్యాచ్‌లో గ్లీసన్ కేవలం 4 బంతుల్లోనే భారత ముగ్గురు స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్‌ల వికెట్లు పడగొట్టాడు. రిచర్డ్ గ్లీసన్‌కు ఇది %ఖ్రూ% తొలి ఎడిషన్.

# పంత్ కళ్లు చెదిరే క్యాచ్.. మెరుపు స్టంపింగ్స్

గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ రిషబ్ పంత్ తన అద్భుతమైన వికెట్ కీపింగ్‌తో అందరి మనసులను గెలుచుకున్నాడు. ఈ మ్యాచ్ లో గుజరాత్ డేంజరస్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ నమ్మశక్యంగాని రీతిలో అందుకున్నాడు పంత్. అలాగే రెండు మెరుపు స్టంపింగ్‌లు కూడా చేశారు. అహ్మదాబాద్‌లోని పిచ్‌పై గుజరాత్ బ్యాటర్లు తడబడ్డారు . అదే సమయంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు బాగా ఫీల్డింగ్ చేస్తూ గుజరాత్ కష్టాలను మరింత పెంచింది. ఈ సమయంలో డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను రిషబ్ పంత్ అద్భుతంగా అందుకున్నాడు. ఐదో ఓవర్ లో ఇషాంత్ శర్మ బౌలింగ్‌లో లెగ్ సైడ్ దిశగా డేవిడ్ మిల్లర్ ఆడిన షాట్‌ను పంత్ అద్భుతమైన డైవింగ్ క్యాచ్‌గా మలిచి అభిమానుల మన్ననలు పొందాడు. ఈ క్యాచ్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరలవుతుంది. డేవిడ్ మిల్లర్ క్యాచ్ పట్టిన తర్వాత రిషబ్ పంత్ మరో 2 స్టంపింగ్స్ చేశాడు. 9వ ఓవర్లో ట్రిస్టన్ స్టబ్స్ బౌలింగ్‌లో అభినవ్ మనోహర్‌ను రిషబ్ స్టంపౌట్ చేశాడు. అభినవ్ ముందుకు వచ్చి స్టబ్స్ వేసిన బంతిని షాట్ కొట్టేందుకు ప్రయత్నించాడు. అయితే బంతి మిస్ అయ్యింది. మనోహర్ తేరుకునేలోపే వికెట్లను గిరాటేశాడు పంత్. ఆ తర్వాత స్టబ్స్ బౌలింగ్‌లో షారుఖ్ ఖాన్‌కి లెగ్ స్టంప్ వెలుపల ఒక వైడ్ బాల్ వేశాడు. షాట్ ఆడేందుకు షారుఖ్ ప్రయత్నించగా పంత్ స్టంప్ అవుట్ చేశాడు. అప్పటికీ షారుఖ్ కాలు గాలిలోనే ఉంది.రోడ్డు ప్రమాదంలో గాయపడిన పంత్ చాలా కాలంగా మైదానానికి దూరంగా ఉన్నాడు. ఈ టోర్నీ లోనే పునరాగమనం చేశాడు.



ఇప్పటికే బ్యాట్ తో అదరగొట్టిన పంత్ ఇప్పుడు తన వికెట్ కీపింగ్ స్కిల్స్ తో ప్రపంచ కప్ లో బెర్తు కన్ఫార్మ్ చేసుకున్నాడని చెప్పుకోవచ్చు.

# ఎంఎస్ ధోనీని ఒప్పించడం కష్టమే: రోహిత్ శర్మ




టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, వెటరన్ కీపర్ దినేష్ కార్తీక్‌లపై భారత సారథి రోహిత్ శర్మ ప్రశంసలు కురిపించాడు. ఐపీఎల్ 2024లో ఇద్దరు సూపర్ ఫామ్‌లో ఉన్నారని, అద్భుతంగా ఆడుతున్నారని కితాబిచ్చాడు. ధోనీని టీ20 ప్రపంచకప్ 2024 కోసం వెస్టిండీస్‌కు వచ్చేలా ఒప్పించడం కష్టమే అని రోహిత్ పేర్కొన్నాడు. వికెట్ కీపర్ స్థానం కోసం డీకేను ఒప్పించడం మాత్రం సులువే అని హిట్‌మ్యాన్ చెప్పుకొచ్చాడు. నేడు ఐపీఎల్‌లో పంజాబ్‌తో ముంబై తలపడనుంది. ఈ నేపథ్యంలో మాజీలు మైఖేల్ వాన్, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లతో కలిసి క్లబ్ ఫ్రైరీ ఫైర్ పాడ్‌కాస్ట్‌లో రోహిత్ పాల్గొన్నాడు. 'నేను ఎంఎస్ ధోనీ, దినేష్ కార్తీక్‌ల ఆటకు ఫిదా అయ్యా. ముఖ్యంగా డీకే ఆట నన్ను ఆకట్టుకుంది. గత రెండు మ్యాచ్‌లలో అతడు బ్యాటింగ్ చేసిన విధానం అద్భుతం. కొన్ని మంచి షాట్స్ ఆడాడు. డీకే పరుగుల దాహంతో ఉన్నాడు. ధోనీ కొట్టిన మూడు సిక్సులు సూపర్ అనే చెప్పాలి. 4 బంతుల్లో 20 పరుగులు చేశాడు. మహీ బ్యాటింగ్ మా జట్టుపై భారీ ప్రభావం చూపింది. మేం ధోనీ కొట్టిన 20 పరుగుల తేడాతోనే ఓడిపోయాం' అని రోహిత్ శర్మ పోడ్‌కాస్ట్‌లో చెప్పాడు. 'ఎంఎస్ ధోనీని టీ20 ప్రపంచకప్ 2024 కోసం వెస్టిండీస్‌కు వచ్చేలా ఒప్పించడం చాలా కష్టమే. ఐపీఎల్ 2024లో ఆడటం వల్ల మహీ భాయ్ అలసిపోతాడు. అంతేకాదు మోకాలి నొప్పితో ఇబ్బంది పడుతున్నాడు. అతడు వెస్టిండీస్‌కు రాకపోవచ్చు. కానీ అమెరికాకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. గోల్ఫ్ ఆడేందుకు యూస్ వస్తాడని నేను అనుకుంటున్నా. ఇక వికెట్ కీపర్ స్థానం కోసం దినేష్ కార్తీక్‌ను ఒప్పించడం మాత్రం చాలా సులభం అని నేను ఊహిస్తున్నా' అని హిట్‌మ్యాన్ అన్నాడు. రోహిత్ మాటలను బట్టి చూస్తే.. డీకేకు టీ20 ప్రపంచకప్‌లో చోటు ఖాయంగానే కనబడుతోంది. మరోవైపు టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో భారత జట్టు మెంటార్‌గా ధోనీ సేవలందించిన సంగతి తెలిసిందే.

# నేను ఎవరినీ కలవలేదు.. అవన్నీ అవాస్తవాలే



టీ20 ప్రపంచకప్ 2024 కోసం భారత జట్టును బీసీసీఐ ఎంపిక చేసిందని ఓ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో కెప్టెన్ రోహిత్ శర్మ భేటీ అయ్యాడని, భారత జట్టు ఎంపికపై ఓ అభిప్రాయానికి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మొత్తంగా 20 మందిని ఎంపిక చేశారని.. ఇందులో 15 మంది ప్లేయర్స్, ఐదుగురు స్టాండ్‌బై ఆటగాళ్లు ఉన్నారనే న్యూస్ చక్కర్లు కొడుతున్నాయి. ఈ వార్తలపై టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. తాను ఇప్పటివరకు టీ20 ప్రపంచకప్‌కి సంబంధించి ఎవరినీ కలవలేదని, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అన్ని అవాస్తవాలే అని అన్నాడు. భారత జట్టు ఎంపిక గురించి తాము అధికారిక ప్రకటన చేస్తామని, అప్పటివరకు వచ్చే వార్తలను ఎవరూ నమ్మొద్దని రోహిత్ విజ్ఞప్తి చేశాడు. తాజాగా మాజీలు మైఖేల్ వాన్, ఆడమ్ గిల్‌క్రిస్ట్‌లు కలిసి క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పలు విషయాలపై స్పందించాడు. రోహిత్ మాట్లాడుతూ%ూ% 'టీ20 ప్రపంచకప్‌కి సంబంధించి నేను ఇప్పటివరకు ఎవరినీ కలవలేదు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ దుబాయ్‌లో గోల్ఫ్ ఆడుతున్నాడు. హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ బెంగళూరులో తన పిల్లలతో ఎంజాయ్ చేస్తున్నాడు. బహుశా రాహుల్ భాయ్ తన కుమారుడి కోసం ముంబై వచ్చి ఉంటాడు. మేం ముగ్గురం ఇప్పటివరకు కలవలేదు. ఇక జట్టును ఎలా నిర్ణయిస్తాం' అని ప్రశ్నించాడు. 'నేను, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ లేదంటే బీసీసీఐ స్వయంగా కెమెరాకు ముందుకు వచ్చి మాట్లాడితేనే అవి నిజాలు. లేదంటే అన్ని ఫేక్. టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టును మేం అధికారికంగా ప్రకటిస్తాం. అప్పటివరకు ఎలాంటి వార్తలను నమ్మొద్దు' అని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. వెస్టిండీస్, అమెరికా వేదికగా జూన్ 2 నుంచి టీ20 ప్రపంచకప్ ఆరంభం కానుంది. పొట్టి ప్రపంచకప్‌కు జట్టును ఎంపిక చేసేందుకు మే 1 చివరి తేదీ.

# మార్చి త్రైమాసికంలో ఇన్ఫీ నికర లాభంలో 30 శాతం గ్రోత్.. భారీగా తగ్గిన సిబ్బంది..!




దేశీయ ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ గత ఆర్థిక సంవత్సరం (2023-24) చివరి త్రైమాసికంలో 30 శాతం నికర లాభాలు పెంచుకున్నది. జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.7,969 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాలు సంపాదించింది. 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో రూ.6,128 కోట్ల నికర లాభంతో పోలిస్తే 30 శాతం గ్రోత్ నమోదు చేసింది. 2023-24 మార్చి త్రైమాసికం నికర ఆదాయం రూ.37,441 కోట్ల నుంచి రూ.37,923 కోట్లకు పెరిగింది. 2022-23తో పోలిస్తే ఒక శాతం ఆదాయం పెంచుకున్నట్లు ఇన్ఫోసిస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్ లో వెల్లడించింది.గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో 8.9 శాతం గ్రోత్ తో రూ.24,095 కోట్ల నుంచి రూ.26,233 కోట్ల నికర లాభం పెంచుకున్నది ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఒక శాతం నుంచి మూడు శాతం వరకూ గ్రోత్ ఉంటుందని అంచాన వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి షేర్ పై రూ.20 డివిడెండ్ ప్రకటించిన ఇన్ఫోసిస్.. ప్రత్యేకంగా ఒక్కో షేర్ మీద రూ.8 డివిడెండ్ కూడా ప్రకటించింది. జర్మనీకి చెందిన సంస్థ ఇన్ టెక్ లో పూర్తి వాటాను 450 మిలియన్ యూరోలకు కొనుగోలు చేస్తామని ఇన్ఫోసిస్ తెలిపింది. ఆర్థిక ఫలితాల వెల్లడి నేపథ్యంలో గురువారం ఇన్ఫీ షేర్ బీఎస్ఈలో స్వల్పంగా లాభ పడి రూ.1420.50 వద్ద స్థిర పడింది.ప్రస్తుతం ఇన్ఫోసిస్ సంస్థలో 3,17,240 మంది పని చేస్తుండగా, గత ఆర్థిక సంవత్సరంలో 25,994 మంది కంపెనీ నుంచి వెళ్లిపోయారు. జనవరి-మార్చి త్రైమాసికంలో 5,423 మంది ఉద్యోగులు సంస్థకు రాజీనామా చేశారు. 2022-23లో 3,43,234 మంది ఉద్యోగులు పని చేశారు. గత ఏడాది కాలంలో రెవెన్యూ గ్రోత్ 1.4 శాతం ఉన్నా ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గడం గత 20 ఏండ్లలో ఇదే తొలిసారి.

# 25వ వార్షికోత్సవ సుజుకి హాయబుసా బైక్ ఎడిషన్.. దీని ధరెంతంటే..?!

ప్రముఖ టూ వీలర్స్ తయారీ సంస్థ సుజుకి మోటార్ సైకిల్ తన హాయబుసా 25వ వార్షికోత్సవం సందర్భంగా సుజుకి హాయబుసా 25వ వార్షికోత్సవ ఎడిషన్ బైక్ ఆవిష్కరించింది. దీని ధర రూ.17.7 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలికింది. 1998లో తొలుత జర్మనీలోని ఇంటర్ మోట్‌లో ప్రదర్శించిన సుజుకి హాయబుసా జీఎస్ఎక్స్1300ఆర్ మోటార్ సైకిల్ విక్రయాలు 1999లో ప్రారంభం అయ్యాయి. 2016లో భారత్ లో ఉత్పత్తి చేసి విక్రయించింది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న థర్డ్ జనరేషన్ హాయబుసా బైక్ తొలుత 2021లో మార్కెట్లోకి ఎంటరైంది.టీవీఎస్ మోటార్ ఇండియా వారి సుజుకి హాయబుసా మోటార్ సైకిల్ 1340సీసీ ఇన్ లైన్ 4-సిలిండర్ ఫ్యుయల్ ఇంజెక్టెడ్ లిక్విడ్ కూల్డ్ డీఓహెచ్సీ ఇంజిన్ తో వచ్చింది. ఇది సుజుకి ఇంటెలిజెంట్ రైడ్ సిస్టమ్ (ఎస్ఐఆర్ఎస్) విత్ ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్స్ అండ్ బై డైరెక్షనల్ క్విక్ షిఫ్ట్ సిస్టమ్స్ రూపుదిద్దుకున్నది.సుజుకి హాయబుసా 25వ వార్షికోత్సవ ఎడిషన్ ఆరేంజ్, బ్లాక్ బేస్డ్ బాడీతో వస్తుంది. గోల్డ్ అనోడైజ్డ్ డ్రైవ్ చైన్ అడ్జస్టర్, ఫ్రంట్ బ్రేక్ డిస్క్ ఇన్నర్, డ్రైవ్ చైన్ అండ్ మఫ్లర్ బాడీపై ఒర్జినల్ ఎంగ్రావింగ్స్ ఉంటాయి. ట్యాంకుపై త్రీ డైమెన్షనల్ సుజుకి లోగో, 25వ



వార్షికోత్సవ ఎంబ్లం ఉంటాయి. సెలబ్రిటీ ఎడిషన్‌గా వస్తున్న సుజుకి హాయబుసా బైక్ సింగిల్ సీట్ స్టాండర్డ్‌గా ఉంటుంది. భారత్ లోని అన్ని డీలర్ షిప్పుల వద్ద సుజుకి హాయబుసా 25వ వార్షికోత్సవ ఎడిషన్ బైక్ అందుబాటులో ఉంటది.

# ఫుడ్‌తోపాటు ఇతర వస్తువుల డెలివరీ..

## అందుకోసం స్విగ్గీ ఏం చేసిందంటే..?!




ప్రముఖ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ 'స్విగ్గీ ( తన అనుబంధ క్విక్-కామర్స్ 'ఇన్?స్టామార్ట్'తో తన వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళిక రూపొందించింది. ఇప్పటి వరకూ ఫుడ్, రోజువారీ గ్రాసరీ వస్తువులను మాత్రమే పంపిణీ చేసిన ఇన్‌స్టామార్ట్ ఇక దుస్తులు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, స్టేషనరీ సహా 35 రకాల వస్తువులను డెలివరీ చేయనున్నది. ఇందుకోసం తన రిటైల్ విభాగం 'స్విగ్గీ మాల్ 'ను ఇన్‌స్టామార్ట్‌తో లింక్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ-కామర్స్ సంస్థలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ మాదిరిగానే స్పోర్ట్స్ వస్తువులు, పాదరక్షలు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ పరికరాలు, బొమ్మలు, స్టేషనరీతోపాటు పలు రకాల వస్తువులను సరఫరా చేసే ప్లాట్ ఫామ్ 'స్విగ్గీమాల్'. బుక్ చేసిన గంటలోపే సంబంధిత కస్టమర్‌కు డెలివరీ చేయడం దీని స్పెషాలిటీ. ఇప్పటికే బెంగళూరులోని కొన్ని ప్రాంతాల్లో స్విగ్గీమాల్ తన సేవలను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుతం దేశంలో 25కి పైగా నగరాల్లో ఇన్‌స్టామార్ట్ సేవలందిస్తున్నది. తాజాగా స్విగ్గీ అనుబంధ స్విగ్గీమాల్, ఇన్‌స్టామార్ట్ మధ్య అనుసంధానించిన 35 పై చిలుకు క్యాటగిరీల ఉత్పత్తులను ఆర్డర్ చేయొచ్చునని స్విగ్గీ ఇన్ స్టామార్ట్ హెడ్ ఫణి కిషన్ తెలిపారు.

# నిసాన్ మ్యాగ్నెట్ కార్లు రీకాల్.. కారణమిదేనా..?!




ప్రముఖ కార్ల తయారీ సంస్థ నిసాన్ మోటార్ ఇండియా తన మ్యాగ్నెట్ కార్లను స్వచ్ఛందంగా రీకాల్ చేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. 2020 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకూ తయారైన మ్యాగ్నెట్ కార్లను రీకాల్ చేస్తున్నట్లు తెలిపింది. ఫ్రంట్ డోర్ హ్యాండిల్ సెన్సర్లలో సాంకేతిక లోపం తలెత్తడం వల్లే రీకాల్ చేస్తున్నామని వివరించింది. వాటిని రిట్రోఫిట్ చేస్తామని వెల్లడించింది. ఎన్ని కార్లను రీకాల్ చేస్తున్నదో నిసాన్ మోటార్ తెలుపలేదు. బేస్ ఎక్స్ఈ, మిడ్ ఎక్స్ఎల్ వేరియంట్ కార్లలో మాత్రమే ఈ సమస్య తలెత్తినట్లు వివరించింది. అయితే ఫ్రంట్ డోర్ హ్యాండిల్ సెన్సర్ల వల్ల ప్రయాణికుల భద్రతకు ఎటువంటి ఢోకా లేదని నిసాన్ మోటార్ ఇండియా ఓ ప్రకటనలో తెలిపింది. 2023 డిసెంబర్ తర్వాత తయారైన అన్ని నిసాన్ మ్యాగ్నెట్ మోడల్ కార్లలో ఎటువంటి సాంకేతిక లోపం లేదని పేర్కొన్నది. సాంకేతిక లోపం తలెత్తిన కార్ల ఓనర్ల గుర్తింపు ప్రక్రియ చేపడతామన్నది. కస్టమర్లు తమకు సమీప నిసాన్ సర్వీస్ వర్క్ షాపును సందర్శించి ఉచితంగా సెన్సర్ రిట్రోఫిట్ చేసుకోవచ్చునని పేర్కొంది. నిసాన్ మోటార్ ఇండియాకు గల ఎస్‌యూవీ కారు మ్యాగ్నెట్. ఇది ఫైవ్ సీటర్ మోడల్ లో అందుబాటులో ఉంది.

# కబీర్ సింగ్‌లో నటించి తప్పుచేశా :ఆదిల్

## ఆ రోల్ ఇచ్చి తప్ప చేశానన్న దర్శకుడు



'కబీర్‌సింగ్'లో కాలేజీ డీన్ పాత్ర పోషించిన బాలీవుడ్ సీనియర్ నటుడు అదిల్ హుస్సేన్‌పై దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయన్ని తన చిత్రంలోకి తీసుకున్నందుకు బాధగా ఉందన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దాదాపు ఐదేళ్ల క్రితం విడుదలైన సినిమాలో నటించిన నటుడిపై సందీప్ ఎందుకు ఇప్పుడు ఆగ్రహం వ్యక్తంచేశారంటే.. అదిల్ హుస్సేన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు. 'కబీర్ సింగ్'ను ఉద్దేశించి షాకింగ్ కామెంట్స్ చేశారు. 'ఇప్పటివరకూ నా సినీ కెరీర్‌లో 'ఎందుకు నటించానా?' అని ఫీలైన చిత్రం ఒక్కటే. అదే 'కబీర్ సింగ్'. అందులో కాలేజీ డీన్‌గా వర్క్ చేశా. ఎన్నిసార్లు నో చెప్పినా.. ఒకేఒక్క రోజు షూట్‌కు రమ్మని అడిగారు. పెద్ద మొత్తంలో పారితోషికం ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారు. దాంతో వెళ్లి చెప్పిన సీన్ యాక్ట్ చేసి వచ్చేశా. ఆ సీన్ మంచిగా అనిపించింది. సినిమా కూడా అలాగే ఉంటుందని భావించా. విడుదలయ్యాక ఆ సినిమా చూసి.. 'ఇలాంటి చిత్రంలో ఎందుకు నటించానా? అని ఇబ్బందికరంగా ఫీలయ్యా. స్నేహితుడితో కలిసి సినిమా చూడ్డానికి వెళ్లిన నేను మధ్యలోనే బయటకు వచ్చేశా. ఆ సినిమా చూడమని నా భార్యకు కూడా చెప్పలేదు. ఒకవేళ ఆమె కనుక చూసి ఉంటే నన్ను తిట్టేది అని చెప్పారు. తాజాగా ఈ వ్యాఖ్యలు సందీప్ దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. మీరు గొప్పగా భావించి నటించిన 30 చిత్రాలతో రాని గుర్తింపు.. ఎందుకు నటించానా? అని ఫీలవుతున్న ఈ ఒక్క బ్లాక్‌బస్టర్‌తో మీ సొంతమైంది. నటనపై అభిరుచి కంటే దురాశ ఎక్కువగా ఉన్న మిమ్మల్ని నా సినిమాలోకి తీసుకున్నందుకు ఇప్పుడు బాధ పడుతున్నా. ఇకపై మీరంత సిగ్గుపడకుండా ఉండేలా నేను చేస్తా. ఆ సినిమాలో మీ స్థానాన్ని ఏఐ సాయంతో ఫిల్ చేస్తా' అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

# విడుదలకు ముందే పుష్పది రూల్-2 రికార్డులు





'పుష్ప-2 ది రూల్' సినిమా కోసం ప్రేక్షకలోకం ఏ విధంగా ఎదురుచూస్తుందో తెలియంది కాదు. 'పుష్ప ది రైజ్' తో ప్రపంచ సినీ ప్రేమికులను అలరించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . 'పుష్ప 2 ది రూల్'తో నిజంగా రూల్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి వినబడుతోన్న బిజినెస్ వార్తలు చూస్తుంటే.. ఇది కదా రూల్ అంటే.. అని అల్లు అర్జున్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ బర్త్‌డేని పురస్కరించుకుని విడుదల చేసిన టీజర్ రికార్డులు క్రియేట్ చేసి యూట్యూబ్‌లో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిస్తే.. తాజాగా ఈ చిత్ర డిజిటల్ రైట్స్ ఆల్ టైమ్ రికార్డ్ ధరకు అమ్ముడైనట్లుగా పరిశ్రమవర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇప్పటికే 'పుష్ప2 ది రూల్' సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను రికార్డు స్థాయిలో రూ. 200 కోట్లకు అనిల్ తడాని సొంతం చేసుకున్నట్లుగా తెలుస్తుండగా.. ఇప్పుడు డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ. 250 కోట్ల వరకు కోట్ చేసినట్లుగా సినీ సర్కిల్స్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇది నిజమే అయితే మాత్రం అల్లు అర్జున్ ఆల్ టైమ్ రికార్డ్ సాధించినట్టే. ఇంతకు ముందు రూ. 170 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా పేరు మీద ఈ రికార్డ్ ఉంది. ఆ రికార్డును చెరిపేస్తూ.. 'పుష్ప 2 ది రూల్' అన్ని భాషలకు కలిపి డిజిటల్ రైట్స్ రూ. 300 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉన్నట్లుగా టాక్ వినబడుతోంది. దీంతో.. ఇదొక్కటి చాలు.. పుష్పరాజ్ రూల్, రూలింగ్‌పై ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పడానికి.. అనేలా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఐకాన్‌స్టార్ నటన, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, మైత్రీ నిర్మాణ విలువలు, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఇలా ప్రతీది 'పుష్ప' సినిమాను ప్రపంచానికి చేరవేశాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పుష్పరాజ్ ఆడే గంగమ్మ జాతర కోసం.. సినీ ప్రపంచమే వెయిట్ చేస్తుందంటే.. అస్సలు ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులన్నీ శరవేగంగా జరుగుతున్నట్లుగా రీసెంట్‌గానే మేకర్స్ ప్రకటించారు.

# అభినవ్ గోమఠం..మై డియర్ దొంగ




ఈ నగరానికి ఏమైంది ఫేమ్ అభినవ్ గోమటం హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ మై డియర్ దొంగ సర్వజ్ఞ కుమార్ డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఆహా ఓటీటీలో రిలీజ్ కాబోతోంది.రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ గా రాబోతున్న మై డియర్ దొంగలో అభినవ్ గోమటంకి జోడీగా శాలిని కొండెపూడి హీరోయిన్‌గా నటించింది.ఈ మూవీ రేపటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.ఇంట్లోకి వచ్చిన దొంగ దొంగతనం చేస్తూ ఓ అమ్మాయికి దొరికితే వాడి కష్టాలు చెప్పి ఆ అమ్మాయికి ఫ్రెండ్?గా ఎలా మారాడు? ఆ తర్వాత ఏం జరిగింది అనేది సరికొత్త కాన్సెప్ట్?తో..ఫన్నీగా ఉండబోతున్నట్టు చూపించారు.మై డియర్ దొంగ సినిమా మొత్తం అభినవ్ కామెడితో కడుపుబ్బా నవ్వించబోతున్నాడని ట్రైలర్ ను చూస్తే అర్థమవుతోంది. అమ్మ బాబోయ్..దొంగోడు!మీ నవ్వులు దోచేందుకు 'ట్రైలర్' తో వచ్చాడు అనే ట్యాగ్‌తో రిలీజ్ చేసిన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది ఇప్పటివరకు ప్రేక్షకులు అడవి దొంగ విన్నారు.టక్కరి దొంగ విన్నారు.జేబు దొంగ విన్నారు.కానీ మై డియర్ దొంగ ఎవరో తెలియాలంటే..రేపు ఆహా ఓటీటీలో రిలీజ్ అవుతోన్న..మై డియర్ దొంగ సినిమా చూడాల్సిందే అంటూ ట్యాగ్ ఇచ్చారు. దీంతో ప్రేక్షకులు అభినవ్ గోమటం చేసే సరదా సన్నివేశాలు ఎలా ఉండబోతు న్నాయో అని ఆసక్తిగా ఉన్నారు.అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ప్రజెంటర్‌గా వ్యవహరిస్తోన్న ఈ సినిమాను మహేశ్వర్ రెడ్డి నిర్మించాడు.అజయ్ అరసాడా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రాన్ని..డైరెక్ట్‌గా ఆహా ఒరిజినల్ మై డియర్ దొంగను రూపొందించినట్లు సమాచారం.

# రాజాసాబ్ చిత్రీకరణలో ఆలస్యం




అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. ఒకపక్క 'కల్కి 2898ఏడి' ముగింపు దశలో వుంది ఆ సినిమాకోసమని విదేశాలకు కూడా వెళ్లి వచ్చారు, ఇంకోపక్క 'సలార్ 2' షూటింగ్ కూడా చెయ్యాలి. ఈ రెండు సినిమాలు ఇలా ఉంటే ఇంకో సినిమా 'ది రాజా సాబ్' సినిమా కూడా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి మారుతి దర్శకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు. జనవరిలో ఈ సినిమా నుండి ప్రభాస్ మొదటి చిత్రాన్ని కూడా విడుదల చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే.అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. అదీ కాకుండా సంజయ్ దత్ కి సహాయకులుగా చాలామంది వున్నారని, వాళ్లందరికీ కూడా నిర్మాణ సంస్థ నుండే జీతాలు వెళతాయని అంటున్నారు. అందువలన అతను సరిగ్గా రాకపోవటంతో చిత్రీకరణకు అయ్యే ఖర్చు చాలా వృధా అవుతోందని, దీనివలన ఈ సినిమా బ్జడెట్ విపరీతంగా పెరిగిపోతోందని కూడా పరిశ్రమలో అనుకుంటున్నారు. సంజయ్ దత్ కి అత్యధిక పారితోషికంతో పాటు, అతను హైదాబారాబాదు నుండి ముంబై, మళ్ళీ తిరుగు ప్రయాణానికి ప్రత్యేక విమానం అతని కోసమని తీసుకున్నారని, దీనివల్ల కూడా ఈ సినిమా బ్జడెట్ ఎక్కువయిందని పరిశ్రమలో ఊహాగానాలు నడుస్తున్నాయి. దర్శకుడు మారుతి కూడా సంజయ్ దత్ ఎప్పుడు చిత్రీకరణకు వస్తారా అని ఎదురుచూడటంతోటే సరిపోతోందని అనుకుంటున్నారు. ఇలా అయితే ఈ సినిమా చిత్రీకరణ ఎప్పుడు పూర్తవుతుందో కూడా నిర్వాహకులు అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ లు కథానాయకులుగా నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రభాస్ మొదటిసారిగా ఒక హర్రర్ సినిమాలో నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా నేపథ్యం హర్రర్ కామెడీ అని అంటున్నారు.

# కొడుకు పుట్టాక మార్పు వచ్చిందన్న నిఖిల్

తండ్రి అయిన తర్వాత తనలో ఎంతో మార్పు వచ్చిందని హీరో నిఖిల్ అన్నారు. వరుస చిత్రాలతో బిజీగా ఉన్నా.. ఇంట్లో వాళ్లతో సమయం గడపడానికే ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. తన కుమారుడి కోసం కొన్ని అలవాట్లను మార్చుకున్నట్లు తెలిపారు. 'మా అబ్బాయి పేరు ధీర సిద్దార్థ్. వాడు పుట్టిన దగ్గర నుంచి తన కోసమే సమయాన్ని కేటాయిస్తున్నాను. ఎంతో త్వరగా పెరుగుతున్నట్లు అనిపిస్తుంది. పిల్లాడి బాధ్యతను పంచుకోవడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను. వారానికి ఒక్కసారైనా పార్టీకి వెళ్లడం నాకు అలవాటు. ఇప్పుడు పూర్తిగా వెళ్లడం మానేశాను. తల్లిదండ్రులుగా మారిన తర్వాత కొన్ని అలవాట్లను వదులుకోవాల్సి వస్తుంది. పిల్లల్ని మంచి వాతావరణంలో పెంచాలంటే కొన్నిటికి దూరం కావాలి. ఇప్పుడు నేను అన్నిరకాలుగా ఆనందంగా ఉన్నాను. నా జీవితం ఇలా ఉంటుందని 15 ఏళ్ల క్రితమే ఎవరైనా చెబితే ఇన్ని సంవత్సరాలు ఇంత ఒత్తిడికి గురయ్యేవాడిని కాదు' అని చెప్పారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు'లో నటిస్తున్నారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సంయుక్తా మేనన్ కథానాయిక. నభానటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నిఖిల్ ఓ యోధుడిగా కనిపించనున్నారు. ఈ పాత్ర కోసం తను ఇప్పటికే మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. దీని తర్వాత 'కార్తికేయ3'లో నటించేందుకు సిద్ధమవుతున్నారు.



# సారంగదరియా చిత్రం నుంచి సాగ్ విడుదల


టాలీవుడ్ సీనియర్ నటుడు రాజా రవీంద్ర ప్రధానపాత్రలో రూపొందుతోన్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాతో పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సైజా క్రియేషన్స్‌పై ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ప్రమేషన్స్‌లో భాగంగా ఇప్పటికే సినిమా నుంచి 'అందుకోవా..' అంటూ సాగే పాటను విడుదల చేయగా యూత్‌ను ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా హీరో శ్రీవిష్ణ చేతుల మీదుగా మేకర్స్ టీజర్ విడుదల చేయించారు. మధ్యతరగతి కుటుంబంలో జరిగే చిన్ని చిన్ని ఎమోషన్స్, గొడవలు, ప్రేమ, కుటుంబ భావోద్వేగాలు ఇలా అన్ని ఎలిమెంట్స్ కలిపితే ఎలా ఉంటుందో ఈ టీజర్ అలా సాగింది. రాజా రవీంద్ర చాలా రోజుల తర్వాత ఈ సినిమాలో తండ్రి పాత్రలో కొత్తగా కనిపిస్తున్నాడు. శ్రీకాంత్ అయ్యంగార్, శివ చందు, యశస్విని, మొయిన్, మోహిత్, నీల ప్రియా, కాదంబరి కిరణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఎం.ఎబెనెజర్ పాల్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి మాటలు: వినయ్ కొట్టి, కెమెరా: సిద్దార్థ స్వయంభు.

# ఆది చిత్రం..కృష్ణ ఫ్రమ్ బృందావనం



టాలీవుడ్ యువకథానాయకుడు ఆది సాయికుమార్ కొత్త చిత్రం మొదలుపెట్టాడు. తనకు చుట్టాలబ్బాయి వంటి మంచి హిట్ సినిమాను అందించిన దర్శకుడు వీరభద్రమ్ చౌదరితో మరో సినిమా చేయబోతున్నాడు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. దిగంగనా సూర్యవంశీ కథనాయికగా నటిస్తుంది. లక్ష్మీ ప్రసన్న ప్రొడక్షన్స్ బ్యానర్ మీదా తూము నరసింహా, జామి శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి 'కృష్ణ ఫ్రమ్ బృందావనం' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. గురువారం పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది ఈ ప్రాజెక్ట్. ఇక ఈ వేడుకకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి, విలక్షణ నటుడు, డైలాగ్ కింగ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నారు. మురళీధర్ గౌడ్, 30 ఇయర్స్ పృథ్వీ, రఘు బాబు, అవినాష్, రచ్చ రవి, అశ్విని, శ్రీ దేవి, అలేక్య, స్నేహ, పద్మ, గిరిధర్, గోవర్ధన్, మాస్టర్ రిత్విక్, వెంకట్ నారాయణ, గురు రాజ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తుండగా.. రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది.

# ఓటీటీలోకి రాబోతున్న 'ఆర్టికల్ 370'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




బాలీవుడ్ నటి యామి గౌతమ్ ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన వివాదాస్పద చిత్రం 'ఆర్టికల్ 370' ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత ఆదిత్య సుహాస్ జంభలే దర్శకత్వం వహించగా.. జియో స్టూడియోస్, %ూ దీ%62 స్టూడియోస్ బ్యానర్‌లపై ఆదిత్య ధర్ నిర్మించాడు. ఫిబ్రవరి 23న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ రివ్యూస్‌తో పాటు నెగిటివ్ రివ్యూస్‌తో సంచలనం సృష్టించింది. ఈ సినిమా ఒక వర్గాన్ని మాత్రమే అణచివేతకు గురయినట్లు మరో వర్గం మొత్తం విలన్స్ అన్నట్లు చూపించారని అరబ్ దేశాలు అయితే ఈ సినిమాపై ఏకంగా బ్యాన్ విధించాయి. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా ఏప్రిల్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 2019 ఫిబ్రవరి 14న పుల్వామా దాడి జరిగిన అనంతరం జమ్ముకశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370 రద్దు చేసే అంశం తెరపైకి వస్తుంది. అయితే ఆర్టికల్ 370ను రద్దు చేసే క్రమంలో కశ్మీర్‌లో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి అనే ఆధారంగా ఈ సినిమా వచ్చింది. ఇక ఈ సినిమాలో యామి గౌతమ్ పవర్‌ఫుల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌గా కనిపించనుండగా.. ప్రియమణి కీలక పాత్ర పోషించింది.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com